# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 15 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు కొత్త టీచర్లకు పోస్టింగులు

### రేపు పాఠశాలల్లో చేరిక

### రిలీవ్ కానున్న సీనియర్ ఉపాధ్యాయులు

**హైదరాబాద్:** డీఎస్సీ-2024 ద్వారా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న 10,006 మంది కొత్త టీచర్లకు మంగళవారం పాఠశాల విద్యాశాఖ అధికారులు పోస్టింగులు ఇవ్వనున్నారు. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు - మిగతా 2వ పేజీలో

## బైపాస్ నిర్మాణానికి రూ.516 కోట్లు

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ:** తెలంగాణలోని నకిరేకల్ నుంచి నాగార్జునసాగర్ సెక్షన్ వరకు ఉన్న జాతీయ రహదారి 565లో 14 కి.మీ పొడవైన నాలుగు లేన్ల నల్లగొండ పట్టణ బైపాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.516 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం 'ఎక్స్'వేదికగా ఈ విషయం - మిగతా 2వ పేజీలో




## దివ్యాంగులకు ప్రత్యేక జాబ్‌పోర్టల్

- దరఖాస్తు చేసుకుంటే నేరుగా ఉద్యోగాలు
- ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్:** రాష్ట్రంలోని దివ్యాంగులకు ప్రైవేటు ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. వారు ప్రైవేటు ఉద్యోగాల కోసం ఆయా సంస్థల చుట్టూ తిరగాల్సిన అవసరం - మిగతా 2వ పేజీలో



# లిథియం ప్లాంట్ నెలకొల్పండి

## ఎలక్ట్రిక్ బ్యాటరీల విభాగాల్లో ఎంటర్ అవ్వండి

- మరో 60 ఎకరాల భూమి కేటాయింపు
- కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- వచ్చే నెలలోనే ఉత్పత్తుల ప్రారంభం

**హైదరాబాద్:** ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన 'హెూన్ హాయ్ టెక్నాలజీ' గ్రూప్‌నకు చెందిన 'ఫాక్స్‌కాన్' తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి సుముఖత వ్యక్తంచేసింది. ఈ సంస్థ ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో 120 ఎకరాల్లో ఉత్పత్తుల ప్రారంభం వైపు అడుగులేస్తోంది. ఈ మేరకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... కొంగరకలాన్‌లో నిర్మాణంలో ఉన్న ఫాక్స్‌కాన్ సంస్థను సందర్శించారు. కంపెనీ పురోగతి, ఇతర అంశాలపై సంస్థ ప్రతినిధులతో అక్కడే సమీక్ష నిర్వహించారు. ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ సీఈవో, ఛైర్మన్ సిడ్నీ ల్యూతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తెలంగాణలో - మిగతా 2వ పేజీలో

## టాటా టెక్నాలజీస్ ఏటీసీ

- కందుకూరులో ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి
- ఆరు అడ్వాన్స్‌డ్ కోర్సులతో శిక్షణ, ఉపాధి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం.. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో కలిసి తొలి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను నెలకొల్పనుంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పంజాగూడ గ్రామంలోని సర్వే నం.90లోని రెండు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుకు అనుమతించింది. ఈ మేరకు కార్మికశాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

2లో



## 11 రోజులు.. రూ.1,052 కోట్లు..!

### దసరాకు భారీగా మద్యం విక్రయాలు

**హైదరాబాద్:** దసరా సందర్భంగా రాష్ట్రంలో రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. ఈ నెల 1 నుంచి 11 వరకూ రూ.1,052.84 కోట్ల విలువైన మద్యం విక్రయించారు. అక్టోబరు 10న రూ.152 కోట్లు.. 11న రూ.200.44 కోట్ల మద్యాన్ని ఆబ్కారీ శాఖ విక్రయించింది. ఈ నెలలోనే దీపావళి పండగ రానున్న నేపథ్యంలో అమ్మకాలు రికార్డుస్థాయికి చేరొచ్చని - మిగతా 2వ పేజీలో

## పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారు

- రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తం
- తిట్టుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ
- వరంగల్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**గీసుగొండ, వరంగల్ కల్చరల్, మిల్స్ కాలనీ, అక్టోబరు 14:** పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో మాత్రం ఇళ్లను కూల్చివేస్తోందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన గీసుగొండ మండలం ధర్మారం వద్ద పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల సభ్యత్వ సమీక్ష సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తిట్టుకోవటంలో, దిగజారుడు రాజకీయాల్లో పోటీపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్ కుటుంబ, అహంకార పాలనను తిరస్కరించిన ప్రజలు కాంగ్రెసకు పట్టం కడితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహా పాలనను కొనసాగిస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుకు నిధులు ఎలా సమకూరుస్తారో - మిగతా 2వ పేజీలో



## దామగుండం.. అంతా సిద్ధం

- నేవీ రాడార్ కేంద్రానికి నేడు శంకుస్థాపన.. ఏర్పాట్లు పూర్తి
- హాజరుకానున్న రాజ్‌నాథ్‌సింగ్, కిషన్‌రెడ్డి, సీఎం

**హైదరాబాద్, పరిగి, పూడూరు:** భారత నౌకాదళానికి సంబంధించిన 'వెరీ లో ఫ్రీక్వెన్సీ' (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్ (రాడార్ కేంద్రం)కు వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో మంగళవారం శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. మరో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొంటారని నేవీ కర్నల్ మల్లికార్జునరావు తెలిపారు. దామగుండం సమీపంలోని ఉందుర్గు తండా (వికారాబాద్ మండలం)లో ఇప్పటికే పైలాన్ ఏర్పాటుచేశారు. దీని చెంతనే - మిగతా 2వ పేజీలో



## ఓ వైపు మరణ శాసనం..! మరోవైపు సుందరీకరణా?

- వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌తో మూసీ నది అంతర్ధానం: కేటీఆర్
- పదేళ్లు ఒత్తిడి తెచ్చినా మేము నిర్మాణానికి అంగీకరించలేదు
- ద్వీపాల్లో ఉండాల్సిన రాడార్ స్టేషన్ తెలంగాణలోనా? ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు?
- పర్యావరణవేత్తలతో కలిసి ఉద్యమిస్తాం

2లో



## మానవతా మూర్తి.. మరిక సెలవు

- ప్రొఫెసర్ సాయిబాబాకు కన్నీటి వీడ్కోలు
- వేలాది మందితో జవహర్‌నగర్ జన సంద్రం
- గన్‌పార్క్‌లో నివాళులకు అనుమతి నిరాకరణ
- భౌతికకాయం.. గాంధీ మెడికల్ కాలేజీకి

**హైదరాబాద్ సిటీ:** పౌర హక్కుల ఉద్యమ నేత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు పౌర సమాజం కన్నీటి వీడ్కోలు పలికింది. ప్రజా సంఘాలు, పౌర హక్కుల నేతలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మేధావులు తదితర రంగాల ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి కడసారిగా నివాళులర్పించారు. ప్రొఫెసర్ సాయిబాబా భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం 8 గంటలకు నిమ్స్ ఆస్పత్రి నుంచి గన్‌పార్కులోని తెలంగాణ అమరుల స్థూపం వద్దకు తీసుకెళ్లారు. అయితే, భౌతిక కాయాన్ని అక్కడ ఉంచడానికి వీల్లేదంటూ పోలీసులు అభ్యంతరం తెలిపారు. తెలంగాణ పోరాటంలో మమేకమైన వ్యక్తులు మరణించినప్పుడు గన్‌పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన సందర్భాలున్నాయని.. అయినా, పోలీసులు సాయిబాబా భౌతిక కాయాన్ని అనుమతించకపోవడం ఏంటని ప్రజాసంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం భౌతిక కాయాన్ని - 2వ పేజీలో

## మేం ఇక్కడే ఉంటాం!

- మళ్లీ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు
- డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులు సవాల్
- తెలంగాణలోనే ఉంటామన్న ఆమ్రపాలి,
- వాకాటి కరుణ, వాణీప్రసాద్, రొనాల్డ్‌రోస్
- ఏపీలోనే ఉంటానంటూ సృజన పిటిషన్లు
- నేడు విచారణ.. క్యాట్ నిర్ణయంపై ఉత్కంఠ



**హైదరాబాద్, అక్టోబరు 14:** ఉమ్మడి రాష్ట్ర విభజన సందర్భంగా చేపట్టిన క్యాడర్ కేటాయింపుల ప్రకారం.. ఏపీ, తెలంగాణకు కేటాయించిన అధికారులు ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ససేమిరా అంటున్నారు. ఏ రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అదే రాష్ట్రానికి వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన రిలీవింగ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు ఐఏఎస్ అధికారులు మళ్లీ సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్) హైదరాబాద్‌ను - మిగతా 2వ పేజీలో




## త్వరలోనే మంత్రివర్గ విస్తరణ

- కులగణన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్తాం
- బీఆర్ఎసది అసత్య ప్రచారం: టీపీసీసీ చీఫ్
- కొత్తగా చేరిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిల మధ్య విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని వెల్లడి

**నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 14:** త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. కులగణన - మిగతా 2వ పేజీలో

## బస్సు చార్జీల పెంపు అవాస్తవం: సజ్జనార్

**హైదరాబాద్:** బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ టికెట్ ధరలు పెంచిందని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఆర్టీసీ ఎండి సజ్జనార్ స్పష్టం చేశారు. స్పెషల్ బస్సుల చార్జీలను మాత్రమే సంస్థ సవరించిందని, రెగ్యులర్ సర్వీసుల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు లేదని ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సమయాల్లో సొంతూళ్లకు వెళ్లేప్పుడు బస్సుల్లో ప్రయాణికులు అధికంగా ఉంటారని, వారిని దింపి బస్సులు ఖాళీగా నగరానికి రావలసి ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాల్లో డీజిల్ ఖర్చుకు సరిపడా ఆదాయం కూడా ఉండదని తెలిపారు. అందుకోసం స్పెషల్ బస్సుల్లో చార్జీలను స్వల్పంగా సవరించే వెసులుబాటు ఉందని వెల్లడించారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మనోనేత్రం
హైదరాబాద్
మంగళవారం, 15 అక్టోబర్, 2024

# నేడు కొత్త టీచర్లకు పోస్టింగులు

(మొదటి పేజీ తరువాయి)

హాజరుకావాల్సి ఉంటుంది. ఎక్కువగా కలెక్టరేట్లలోనే కౌన్సెలింగ్ ప్రక్రియ జరగనుంది. ఎస్‌జీటీకి ఒక హాల్, స్కూల్ అసిస్టెంట్, ఇతర పోస్టులకు కలిపి మరో హాల్ ఏర్పాటు చేసి మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు కేటాయిస్తారు. వారు తమకు కేటాయించిన పాఠశాలల్లో ఈనెల 16వ తేదీన చేరాల్సి ఉంటుంది. వారు చేరిన స్థానం లో మూడు నెలల క్రితం బదిలీ అయి రిలీవ్ కాని వారు ఉంటే వారు గత జులైలో కేటాయించిన పాఠశాలలకు వెళతారు. అలాంటి వారు సుమారు 7 వేల మంది ఉన్నారు. పోస్టింగ్‌ల కేటాయింపు మంగళవారం దాదాపు పూర్తవుతుందని, ఏవైనా మిగిలితే వాటికి బుధవారం కూడా జరుగుతుందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

# బైపాస్ నిర్మాణానికి రూ.516 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల నల్లగొండ పట్టణంలో ట్రాఫిక్ తగ్గడమే కాకుండా నకిరేకల్ – నాగార్జునసాగర్ మధ్య కనెక్టివిటీ మెరుగుపడుతుందని, రహదారి భద్రత కూడా పెరుగుతుందని ఆయన తెలిపారు. దీనితో పాటు ఆంధ్రప్రదేశ్‌లో 200.06 కి.మీ మేర విస్తరించి ఉన్న 13 రాష్ట్ర రహదారుల అభివృద్ధికి సీఆర్‌ఐఎఫ్ పథకం కింద రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సీఆర్‌ఐఎఫ్ సేతు బంధన్ పథకంలో భాగంగా, గుంటూరు జిల్లాలోని గుంటూరు–నల్లపాడు రైల్వే సెక్షన్‌లో నాలుగు లేన్ల శంకర్ విలాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి గాను రూ.98 కోట్ల విడుదలకు కూడా ఆమోదం తెలిపినట్లు గడ్కరీ వివరించారు.

# దివ్యాంగులకు ప్రత్యేక జాబ్‌పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకు నేలా జాబ్‌పోర్టల్‌ను అందుబాటులో తెచ్చామన్నారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ శైలజ, దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి జాబ్‌పోర్టల్ https://pwdjobportal.telangana.gov.inను ఆవిష్క రించారు. అనంతరం మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టరేట్ కాల్ సెంటర్‌లో పది మంది దివ్యాంగులకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు ఇందిరమ్మ గృహాలు ఇతర సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు కల్పిస్తాం. సంక్షేమ పథకాల్లో ఐదు శాతం నిధులు వారి కోసం ఖర్చు చేస్తున్నాం. వారి ఉపకరణాల కోసం రూ.50 కోట్లు వెచ్చించనున్నాం. త్వరలోనే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం. స్వయం ఉపాధి పథకాలకు చేయూత అందిస్తాం' అని తెలిపారు.

### తెలంగాణ ఫుడ్స్‌లో ఆకస్మిక తనిఖీ

అంగన్‌వాడీ కేంద్రాలకు బాలామృతం, స్నాక్స్ సరఫరా చేస్తున్న నాచారంలోని తెలంగాణ ఫుడ్స్‌ను మంత్రి సీతక్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరకుల నాణ్యత, ఆహార తయారీ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక లోపంతో నెల రోజులుగా పనిచేయని స్నాక్స్ యూనిట్ గురించి తెలుసుకొని వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు.

# ఓ వైపు మరణ శాసనం..! మరోవైపు సుందరీకరణా?

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్:** నౌకాదళానికి చెందిన రాడార్ స్టేషన్ ఏర్పాటు పేరిట ఓ వైపు మూసీ నదికి మరణం శాసనం రాస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోవైపు సుందరీకరణ పేరిట హడావుడి చేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వీఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణంతో మూసీ నది అంతర్ధానమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పదేళ్లు తమ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినా రాడార్ స్టేషన్ నిర్మాణానికి అంగీకరించలేదన్నారు. పర్యావరణానికి హాని కలిగించే రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని బీఆర్‌ఎస్ వ్యతిరేకిస్తుందన్నారు. రాడార్ స్టేషన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలతో కలిసి పోరాటం చేస్తామని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేటీఆర్ ప్రకటించారు. 'వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నౌకాదళానికి సంబంధించిన వీఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణంతో మూసీ నది ప్రమాదంలో పడుతుంది. ఓ వైపు మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు పెడతామంటూనే.. మరోవైపు రాడార్ స్టేషన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం రేవంత్ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఏం ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో సీఎం చెప్పాలి. ఈ నెల 15న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడంపై బీఆర్‌ఎస్ నిరసన తెలుపుతుంది. దామగుండంలో రాడార్ స్టేషన్ ఏర్పాటుతో 2,900 ఎకరాల అటవీ భూమి, 12 లక్షల చెట్లను నష్టపోతాం. జనావాసాలు లేని ద్వీపాల్లో ఏర్పాటు చేయాల్సిన రాడార్ స్టేషన్‌ను తెలంగాణలో ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పాలి' అని కేటీఆర్ అన్నారు.

### మూసీ నది ఎకో-సెన్సిటివ్ జోన్ కాదా?

'గంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించింది. దామగుండంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానం ఉంది. అలాంటప్పుడు మూసీ నది జన్మస్థానాన్ని ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించాలి. గంగా నదికి ఒక న్యాయం.. మూసీకి మరో న్యాయమా? రాడార్ స్టేషన్ ఏర్పాటుతో పర్యావరణ సమతుల్యతకు ప్రమాదం పొంచి ఉంది. మూసీ పేరిట రూ.వేల కోట్ల దోపిడీ చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందు వరుసలో ఉంటుంది. కానీ జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ స్టేషన్‌ను దామగుండంలో ఏర్పాటు చేయడాన్ని అంగీకరించం. పర్యావరణ వేత్తలతో కలిసి పోరాటం చేస్తాం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# త్వరలోనే మంత్రివర్గ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)



తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో తమ పార్టీ ఉందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎక్కువ కాలం పొడగించడం కుదరదని, అందుకే కుల గణన కోసం నియమించిన కమిషన్‌కు రెండు నెలల సమయమే ఇచ్చామని గుర్తు చేశారు. నిజామాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీ విషయంలో ప్రజలను బీఆర్‌ఎస్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. సాంకేతిక సమస్యల వల్ల కొన్ని చోట్ల ఇబ్బందులున్నాయని, వాటినీ త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత? తొమ్మిది నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణమాఫీ ఎంత? చర్చకు సిద్ధమేనా? అని హరీశ్‌రావును ప్రశ్నించారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన బీఆర్‌ఎస్... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తోందన్నారు. బీఆర్‌ఎస్ నేతలు సోషల్ మీడియాతె పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిల మధ్య విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. నిజామాబాద్ కాంగ్రెస్ నాయకులందరం సీఎంను కలిసి పారిశ్రామిక అభివృద్ధిపై చర్చిస్తామన్నారు.

# లిథియం ప్లాంట్ నెలకొల్పండి

(మొదటి పేజీ తరువాయి)



మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరుతూ, ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీల విభాగాల్లో ఉన్న అవకాశాలను ఆయనకు వివరించారు. రాష్ట్రంలో పెట్టుబ డులకు, నూతన ఆవిష్కరణలకు అనుకూల వాతావరణం తోపాటు సాంకేతిక నిపుణులు, మానవ వనరుల లభ్యత అధికంగా ఉందన్నారు. అంతర్జాతీయ సంస్థల పెట్టుబ డులకు తెలంగాణ గమ్యస్థానంగా మారిందని, పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడంలో సర్కారు అంకితభావంతో, చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. "సంస్థ ఉత్పత్తులను వచ్చే నెల(నవంబరు)లోనే ప్రారంభించడానికి పూర్తిస్థాయి లో ఏర్పాట్లు చేస్తున్నాం. చైనా నుంచి హైదరాబాద్‌కు రావా ల్సిన కొందరు సాంకేతిక నిపుణులకు వీసాలు లభించ డంలో సమస్యలు ఎదురవుతున్నాయి. కొన్ని అత్యాధునిక పరికరాలను చైనా నుంచి దిగుమతి చేస్తున్నాం. వాటికి కస్ట మ్స్ శాఖతో ఇబ్బందులు ఉత్పన్నం అవుతున్నాయి. కంపెనీ విస్తరణకు ప్రస్తుతమున్న 120 ఎకరాలు సరిపోవు. మరో 60 ఎకరాల భూమి అవసరం అవుతుంది" అని వారు వెల్లడించారు. దాంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే సానుకూలంగా స్పందించారు. కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఎవరితో మాట్లా డితే పనులు పరిష్కారమవుతాయో సంబంధిత విభాగాలను సత్వరమే సంప్రదించాలని అధికారులను ఆదేశించారు. ఫాక్స్‌కాన్ కంపెనీ విస్తరణకు మరో 60 ఎకరాల భూమిని కేటాయించడానికి సానుకూలత వ్యక్తంచేశారు. కంపెనీకి మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు తమ ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, ఫాక్స్‌కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# టాటా టెక్నాలజీస్ ఏటీసీ



ఏటీసీ ఏర్పాటు కోసం మొత్తంగా రూ.42.64 కోట్లు ఖర్చు చేయనున్నారు. అందులో టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.31.01 కోట్లు వ్యయం చేయనుంది. ఈ నిధులతో ఏటీసీ ఏర్పాటుకు అవసరమైన సాఫ్ట్‌వేర్, యంత్రాలు, మానవవనరులను సమకూర్చనుంది. నిర్మాణ పనులు, విద్యుదీకరణ, ఇతర ఖర్చుల కింద మిగిలిన సొమ్మును రాష్ట్ర సర్కారు వెచ్చించనుంది.

### వచ్చే ఏడాది నుంచి ప్రవేశాలు!

ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వా న్స్‌డ్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. అందులో 244 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో వచ్చే ఏడాది నుంచి ప్రవేశాలు ప్రారంభమయ్యే అవకాశా లున్నాయి. 'టీటీఎల్ సంస్థ ఐదేళ్ల పాటు ఏటీసీలకు అవస రమైన సాంకేతికత, ఇతర మానవ వనరుల్ని సమకూరు స్తుంది. ఐదేళ్ల తరువాత మారుతున్న పరిణామాలకు అను గుణంగా కొత్త కోర్సులు, సాంకేతికత, ఇతర మానవ వనరుల కోసం ఒప్పందాన్ని పొడిగించుకునే అవకాశాలు న్నాయి. ఏటీసీల్లో చదువుకున్న వారికి తప్పనిసరిగా ఉపాధి అవకాశాలు లభించేలా ఉపాధి కల్పనశాఖ చర్యలు తీసుకుంటుంది' అని కార్మికశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

# మానవతా మూర్తి.. మరిక సెలవు

(మొదటి పేజీ తరువాయి)



మౌలాలి జవహర్‌న గర్‌లోని సాయిబాబా సోదరుడి నివా సానికి తరలించారు. అక్కడ వేలాది మంది సాయిబాబా భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. మ.3 గంటలకు జవహర్‌నగర్ నుంచి ర్యాలీగా సాయిబాబా భౌతిక కాయాన్ని తీసుకొచ్చి గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు.

### నష్టాన్ని ఎవరూ పూడ్చలేరు: హరీశ్ రావు

నిర్దోషిగా బయటకు వచ్చిన సాయిబాబా స్వేచ్ఛా జీవితాన్ని అనుభవించేలోపే మరణించడం బాధాకర మని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. దశాబ్ద కాలం ఆయన అన్యాయంగా జైలు శిక్ష అనుభవించారని, ఆయన జీవితం లో విలువైన ఆ సమయాన్ని ఎవరూ తిరిగి తీసుకురాలేరని అన్నారు. సాయిబాబాకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ సుప్రీం సీజే చంద్రచూడ్‌కు లేఖ రాశానని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. కోర్టులో కేసు కూడా వేస్తా మని ప్రకటించారు. సాయిబాబాది ప్రభుత్వ హత్యేనని ప్రొఫె సర్ హరగోపాల్ అన్నారు. సాయిబాబా మరణానికి కేంద్రమే పూర్తి బాధ్యత వహించాలని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

### పలువురు ప్రముఖుల నివాళి..

సాయిబాబా భౌతిక కాయానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నేత కే. కేశవరావు, కవ యిత్రి జయప్రభ, జనశక్తి నేత అమర్, విమలక్క, మానవ హక్కుల నేత జీవన్ కుమార్, సీనియర్ జర్నలిస్టు కే. రాంచంద్రమూర్తితో పాటు పలువురు నేతలు, ప్రజా సంఘా ల నాయకులు, విద్యార్థి నేతలు సాయిబాబా భౌతిక కాయానికి అంజలి ఘటించారు.

### కేటీఆర్‌కు నిరసగ సెగ

సాయిబాబాకు నివాళులర్పించేందుకు వచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌కు పౌర హక్కుల నేతల నుంచి నిరసన సెగ తగిలింది. కేటీఆర్ గో బ్యాక్ అంటూ వారు నినాదాలు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఎన్నో ఉపా కేసులు పెట్టినా.. ఏనాడూ మాట్లాడని అప్పటి ప్రభుత్వ పెద్దలు.. ఇప్పుడు వచ్చి సాయిబాబకు నివాళులు అర్పించడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. సాయిబాబా మరణానికి కేంద్ర ప్రభుత్వం ఎంత కారణమో బీఆర్‌ఎస్ సర్కారూ అంతే కారణమంటూ నినాదాలు చేశారు.

# మేం ఇక్కడే ఉంటాం!

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రయించారు. తాము ప్రస్తుతం పని చేస్తున్న రాష్ట్రంలోనే ఉంటామని, కేంద్రం ఇచ్చిన అస్పష్ట ఆదేశాల (నాన్ స్పీకింగ్ ఆర్డర్)ను కొట్టేయాలని కోరారు. ఈ మేరకు కాట ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, గుమ్మడి సృజన, రొనాల్డ్‌రోస్.. క్యాట్‌లో వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వీరిలో సృజన ను తెలంగాణకు కేటాయించగా.. ప్రస్తుతం ఆమె ఏపీలో పనిచేస్తున్నారు. మిగిలిన నలుగురిని ఏపీకి కేటాయించగా.. వారు తెలంగాణలో పనిచేస్తున్నారు. వీరి పిటిషన్లు మంగళవారం లతా బస్వరాజ్ పాట్నే, శాలినీ మిశ్రా బెంచ్ ఎదుట విచారణకు రానున్నాయి. ఉమ్మడి ఏపీ విభజనకు ముందు కొత్తగా ఏర్పడబోయే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విభజనకు 2014లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యూష్ సిన్హా కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇరు రాష్ట్రాలకు అధికారులను కేటాయించింది. అయితే ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. గతంలో తెలంగాణ సీఎస‌గా పనిచేసిన సోమేశ్‌కుమార్, డీజీపీగా పనిచేసిన అంజ నీకుమార్ సహా 15 మంది అధికారులు అప్పట్లో క్యాట్‌ను ఆశ్రయించారు. క్యాట్ సదరు అధికారులకు అనుకూలంగా ఉత్తర్వులు ఇవ్వడంతో అప్పటి నుంచి వారు కేంద్ర కేటాయిం పులకు విరుద్ధంగా తెలంగాణ, ఏపీలో కొనసాగుతున్నారు.

### కేంద్రం నిర్ణయమే అంతిమం..!

క్యాట్ ఉత్తర్వులపై డీవోపీటీ (కేంద్రం) హైకోర్టును ఆశ్ర యించగా.. అప్పటి చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తెలంగాణ సీఎసగా ఉన్న సోమేశ్‌కుమార్ కేసును మొదటి కేసుగా తీసుకుని తీర్పు ఇచ్చారు. సోమేశ్‌కుమార్ ఏపీకి వెళ్లాలని, కేంద్రం నిర్ణయమే అంతిమమని తీర్పులో స్పష్టం చేశారు. ఆ తర్వాత మిగతా కేసుల్లో.. కేసుల వారీగా ప్రత్యేక అం శాలు, సమస్యలు ఇమిడి ఉన్నాయని అధికారులు పేర్కొనడంతో అవన్నీ జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి ?నేతృత్వంలోని డివిజన్ బెంచ్‌కు బదిలీ అయ్యాయి. వాటిపై విచారణ చేపట్టిన జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి ద్విసభ్య ధర్మాసనం.. అధికారులు తమ సమస్యలను వివరిస్తూ కేంద్రానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. కేసుల వారీగా వాటిని పరిశీలించి కేంద్రం నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటూ పిటిషన్‌లను ముగించింది. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో అధికారులు.. తమ కేసులను పరిశీలించాలని, తాము ఇక్కడే ఉంటామని పేర్కొంటూ కేంద్రానికి వినతిపత్రాలు అందజేశారు. అయితే వారి విజ్ఞప్తులను కొట్టేస్తూ కేంద్రం తాజాగా ఈ నెల 9న ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడి అధికారులు అక్కడికే వెళ్లిపోవాలని, తొలుత కేటాయించిన రాష్ట్రాల్లోనే ఈ నెల 16న రిపోర్ట్ చేయాలని స్పష్టం చేసింది.

### కేంద్రం ఆదేశాలను కొట్టేయాలి..!

తాము ఇన్నేళ్లుగా పనిచేసిన రాష్ట్రాన్ని వదిలేసి కొత్త రాష్ట్రం లో రిపోర్ట్ చేయాలని కేంద్రం పేర్కొనడం సరికాదని, క్యాడర్ విభజనలో పలు లోపాలు ఉన్నాయంటూ ఆమ్ర పాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, సృజన, రొనాల్డ్‌రోస్.. క్యాట్‌లో వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. ఒక్కో అధికారి కేసును ప్రత్యేకంగా పరిశీలించి స్పష్టమైన ఆర్డర్ ఇవ్వాలని హైకోర్టు పేర్కొన్నప్పటికీ.. కేంద్రం నాన్ స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఈ ఆదేశాలను కొట్టేయడం ద్వారా తాము ప్రస్తుతం పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగ డానికి అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే మంగళ వారం జరగనున్న విచారణలో అధికారులకు అనుకూలం గా క్యాట్ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తేనే వారు తెలంగాణలో కొనసాగుతారు. లేదంటే వారంతా తమకు కేటాయించిన రాష్ట్రానికి వెళ్లిపోవాల్సి వస్తుంది. దీంతో మధ్యంతర ఉత్తర్వులు ఇస్తుందా? లేదా? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. మరికొందరు అధికారులు కూడా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టత ఇవ్వడం లేదన్నారు. సింగరేణిని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచన కేంద్రానికి లేదని స్పష్టం చేశారు. అన్‌పార్లమెంటరీ భాషను వాడే రాజకీయ నాయకులు ఏ స్థాయిలో ఉన్నా వారి వార్తలను మీడియా నిషేధించాలని ఆయన సూచించారు.

### భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆల యాన్ని సందర్శిం చిన కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు.. ఆశీర్వచనం అందిం చారు. ఆ తర్వాత కిషన్‌రెడ్డి విలేకరు లతో మాట్లాడుతూ భద్రకాళి ఆల యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరితే మరింత అభివృద్ధి పరు స్తామన్నారు. అమ్మవారిని ప్రధాని నరేంద్రమోదీ దర్శించి ఆశీస్సులు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మంత్రి వెంట హనుమకొండ, వరంగల్ జిల్లాల బీజేపీ అధ్యక్షులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# దామగుండం.. అంతా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సభ నిర్వహిస్తారు. దాదాపు 500 మందితో జరిగే సమావేశం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం కానుంది. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి భద్రత ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. నేవీ, ఆర్మీ సిబ్బందితో పాటు స్థానిక పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ స్టేషన్ నిర్మాణానికి అటవీ శాఖకు చెందిన 2,900 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న 'ఈస్టర్న్ నావెల్ కమాండ్'కు ఆరు నెలల క్రితమే అప్పగించింది. దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్‌తో పాటు టౌన్‌షిప్ నిర్మాణం కానుంది. ఇందులో పాఠశాలలు, ఆసుపత్రి, బ్యాంక్, మార్కెట్ వంటి సదుపాయాలుంటాయి. నేవీ యూనిట్‌లో సుమారు 600 మంది ఉద్యోగులు, ఇతర సిబ్బంది ఉంటారు. మొత్తంగా ఈ టౌన్‌షిప్‌లో సుమారు 2,500–3,000 మంది నివసించే అవకాశముంది.

# 11 రోజులు.. రూ.1,052 కోట్లు..!

(మొదటి పేజీ తరువాయి)



ఆబ్కారీ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా సెప్టెంబరు నెలలో ఆబ్కారీ శాఖ డిపోల నుంచి మొత్తం రూ.2,838.92 కోట్ల విలువైన మద్యం కొనుగోళ్లు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది అక్టోబరు 1–10 తేదీలతో పోలిస్తే ఈసారి మద్యం విక్ర యాలు 6.55% అధికంగా నమోదయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెరుగు దల ఎక్కువగా కనిపించింది. జనగామలో 89.87%, వరంగల్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 49.88% చొప్పున విక్రయాలు పెరిగాయి. 13 జిల్లాల్లో విక్రయాల్లో తగ్గుదల కనిపించింది. రాష్ట్రంలో మొత్తం 2,620 మద్యం దుకాణాలు, 1,171 బార్లు ఉన్నాయి.






# నేడు ధూమగుండం – రేపు క్షామగుండం

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ (వాయిస్ టుడే): రాడార్ ప్రాజెక్టు నిర్మించి దామగుండాన్ని క్షామగుండంగా మార్చవద్దని పలువురు వక్తలు అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జర్నలిస్టు సంపత్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ దామగుండంలో నేవీ అధికారులు రాడార్ స్టేషన్ నిర్మించడం వల్ల జీవవైవిధ్యం దెబ్బతింటుందని, అక్కడి ప్రజల మనుగడ కష్ట సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం ఒక చెట్టుకు మరిన్ని చెట్లు నాటుతామంటు చెబుతున్నారని, అది ఇప్పటి వరకు ఎక్కడా సాధ్యపడలేదన్నారు. ఇప్పటికే పోలవరం నిర్మించడం వల్ల భద్రాద్రి ఆలయంలో పర్ణశాల, నవగ్రహ దేవాలయాలు మునిగిపోయే పరిస్థితి వచ్చిందని, దామగుండం నిర్మాణం జరిగితే ప్రజలే మునిగిపోతారని తెలిపారు. పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య మాట్లాడుతూ దామగుండంలో 2,900 ఎకరాల్లో అనేక ఔషధ మొక్కలు ఉన్నాయని, అక్కడ దేవాలయానికి సంబంధించిన 1,400 ఎకరాల భూము ఇప్పటికే కోల్పోయారని, ఈ ప్రాజెక్టు మిగతా భూములన్నింటినీ నష్టపోతామన్నారు. అడవి అనేది. సహజంగా ఏర్పడుతుందని, కాని దానిని కృత్రిమంగా తయారు చేస్తే ఎలాంటి ఫలితం ఉండదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని చెట్లు పెరగని ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును నిర్మించుకోవాలన్నారు. తెలంగాణ విఠల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని, ఇది ప్రజల కోసమని చెబుతున్నప్పుడు గ్రామ సభలు, డిబేట్లు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. బడాబాబులకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి బంధం అర్ధమవుతుందన్నారు.

క్లైమెట్ ఫ్రంట్ ప్రతినిధి రుచిత్ మాట్లాడుతూ గత ఐదేండ్ల నుంచి దామగుండాన్ని పరిశీలిస్తున్నామని, 12 లక్షల మొక్కలు తొలగించడం వల్ల జీవ వైవిద్యం దెబ్బతింటుందని, అయితే ఫారెస్టు అధికారుల వద్ద సరైన డాటా కూడా లేదని, ఎన్ని లక్షల చెట్లు తొలగిస్తున్నారో ఆన్లైన్లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.

**లక్ష్మయ్య :** ప్రజల్ని చైతన్య పరిచి ధమగుండం నీ కాపాడేందుకు ప్రయత్నాలు జరగాలి , ప్రజల్ని , జీవరాశులను కాపాడాలి అక్కడ వచ్చే ప్రాజెక్టు నిలిపివేయాలి దీనిపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి



**గ్రామ ఉప సర్పంచ్ రాజేందర్ :** దమగుండం లో నేవి ప్రాజెక్టు అమాయక ప్రజలు ఉన్నారు వ్యతిరేకించే వారు లేకపోవడం అంతర్గతంగా ఒప్పందాలు జరిగాయి...

తెలిసి తెలియక ప్రజలు ఒప్పుకోవడం జరిగింది 2007 లో మొదలైంది 10 సంవత్సరాల పనులు నిలిపివేశారు..

2008 ఎకరాల భూమి ఫారెస్ట్ భూమిని నేవి కి అప్పగించించారు... ఈ నెల 15న భూమి పూజ జరగనుంది దానికి డిఫెన్స్ మంత్రి రజనాథ్సింగ్, రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు..

ఏ రాష్ట్రం లో ఒప్పుకొని ఈ ప్రాజెక్టు మన రాష్ట్రంలో ఎలా ఒప్పుకున్నారు ముఖ్యమంత్రి .. ప్రజలు ఎలా ఉంటారు... అత్యధిక రేడిషన్ ఉంట్టుంది... హాఫ్ కిలోమీటరు టవర్ లు ఉంటాయి...పొల్యూషన్ బోర్డు పర్మిషన్ లేదు... హై కోర్టు స్టే ఉంది ... ప్రకృతి నష్టం జరుగుతుంది ప్రాంతం అంతా నష్టం జరిగే అవకాసం ఉంది కాబట్టి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు... పక్షులు , జీవరాశులు , అవశాడ మొక్కలు, అడవి మొత్తం నాశనం జరుగుతుంది ..

**దమగుండం కాపాడాలని కోరారు...**

రిపోర్టర్ మాట్లాడుతూ ధమగుండాం కి ఒక బొటానికల్ సైంటిస్ట్ ను తీసుకువేళ్ళను అక్కడ వారు 470 మొక్కలను గుర్తించారు , ఎలాంటి జబ్బునైన నయం చేసే మొక్కలు ధంగుండం లో ఉన్నాయి అన్నారు. అనేక మొక్కలు ఉన్న

**44 జీవో ఉద్యమం...**

**ఉద్యమకారులు :** రాధ స్టేషన్ లో జరుగుతున్న నష్టాలను , లాభాలను రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు ప్రకటనలో విడుదల చేయాలి..

ఎవరిని నమ్మాలి అనేది మీరు చూపించండి

లోకల్ ఎంఎల్ఏ స్పందించాలి ,అడవిని నీ విద్వంసం చేసి ప్రాజెక్టు తీసుకురావడం ప్రజలకు ఎలా మంచి జరుతుంది...

**ప్రొఫెసర్ బాబూరావు :** పరిశోధనలు ఏం చెప్తున్నియో ప్రజలకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చూపించాలి ... అందరు నిబంధనలు ప్రకారం అనుమతులు ఉంటే కాలుష్యం ఎలా జరుగుతుంది... ప్రాజెక్టు లపై ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ప్రజలకు సమాచారం ఇవ్వడంలో ప్రభుత్వాలు ఎందుకు వెనకడుగు...

ఉన్న అడవుల్ని నషం చేసుకుంట పోతే మానవ మనుగడ లేకుండా పోతుంది అన్నారు...

డెవలప్మెంట్ అని ప్రాజెక్టులు తీసుకు వచ్చి స్థానిక ప్రజలకు వచ్చే ఉపయోగం ఏంటి , కేంద్రంకు సంబంధించిన డిఫెన్స్ ప్రాజెక్టు లో స్థానికులకు ఉద్యోగాలు ఎలా వస్తాయి...

ప్రాజెక్టు కోసం అడవిని ఎందుకు నాశనం చేయాలి

**ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి :** సముద్రపు తీరాన్ని ఎంచుకోకుండ తెలంగాణ రాష్ట్రం ఎంచుకోవడం సరికాదు...

ఈ ఫార్మా కంపెనీ చూసుకున్న కాలుష్యాన్ని విషం కాకుతునాయి ఇంతకముందు టీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యతిరేకించిన వారు ఇప్పుడు ఎందుకు ముందుకు రావడం లేదు...

**ఇది ఒక విద్వంసం కానీ అభివృద్ధి కాదు...**

జీవిన విధానంలో మార్పులు జరగడం అంటే నష్టమనే చెప్పుకోవచ్చు , ఏది కూడా వినే పరిస్థితిలో లేదు ప్రస్తుత ప్రభుత్వం అక్కడ రైతులకు ప్రస్తిసైడ్స్ సెంటర్ ఉంది ఎన్విరాన్మెంట్ పై కేసు వేసేందుకు ఉందా అని పరిశీధించాలి , ఈ ప్రాజెక్టు ను ఆపడం జరగదు కానీ ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఈ సమావేశంలో తెలంగాణ క్రాంతిదళ్ అధ్యక్షులు పృథ్వీరాజ్ యాదవ్, జర్నలిస్టు తులసి చందు తదితరులు పాల్గొన్నారు.



శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు దృశ్యం. – ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## జగద్గిరిగుట్ట సీఐగా నూతనంగా భాద్యతలు చేపట్టిన నర్సింలును శుభాకాంక్షల వెల్లువ



కూకట్పల్లి అక్టోబర్ 14(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర పిఎసి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీని పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యములో పెద్ద ఎత్తున బయలుదేరి ఎమ్మెల్యే నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా జగద్గిరిగుట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింలు ను కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులను శాలువాలతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, గడ్డం రాజశేఖర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, తదికల రాజిరెడ్డి, రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, యాదగిరి వడ్డెర, దాకూరి అక్కిరెడ్డి, మురళీ కృష్ణ, కార్ల తిరుపతి రెడ్డి, వీరన్న, సత్యనారాయణ రెడ్డి, సునీల్, మహేందర్ రెడ్డి, భూ లక్ష్మి, బాలశౌరి, సంపత్ రెడ్డి, స్వామి, కృష్ణారెడ్డి, రాజు, ఇతర కాలనీ సీనియర్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.




## ఒక్క ఇటుక కూల్చనివ్వను: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ వాయిస్ టుడే: ఒక్క ఇటుక కూడా కూల్చనివ్వను, అండగా నేనుంటా ఆందోళన చెందకండి అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.మూసీ పరీవాహక ప్రాంతాల్లోని కట్టడాలను హైడ్రా కూలుస్తున్న వేళ చైతన్యపురి డివిజన్ పరిధిలోని ఫణిగిరి కాలని వాసులు సోమవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్కరూ అధైర్య పడవద్దు మీకు అండగా నేనున్నానంటూ కాలనివాసులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, పవన్, కడియం మోహన్ రాజ్, జ్యోతి అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## క్రీడాకారిని పూజితకు ఆర్ధిక సహాయాన్ని అందించిన ఉప్పల ఫౌండేషన్



ఎల్బీనగర్, వాయిస్ టుడే: క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించి, సహాయ సహకారాలు అందించుటకు ఉప్పల ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్, ఉప్పల ఫౌండేషన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

జాతీయ యోగాసన పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి పూజిత సోమవారం ఉప్పల శ్రీనివాస్ గుప్తను ఆయన కార్యాలయంలో కలిశారు. పూజితకి ఉప్పల పౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ పూజిత జాతీయస్థాయిలో రాణించి సమాజానికి, తల్లిదండ్రులకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజిత తల్లి లక్ష్మి, పూర్ణ, డాక్టర్ ఏఆర్ గుప్త ఆర్యవైశ్య సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

### మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేత



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– చర్లపల్లి డివిజన్ మధు సుధన్ రెడ్డి కాలనీకి చెందిన లింగోజీ రమేశ్ – మంగమ్మ కుమార్తె తేజ శ్రీ కొత్త గూడం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29,000/– రూపాయల చెక్కును కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్కు ఘన స్వాగతం పలికిన చిలుక మధుసూదన్

ఎల్బీనగర్, వాయిస్ టుడే: రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ లో నిర్మాణం జరుగుతున్న ఫాక్స్ కాన్ కంపెని పరిశీలనకు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి కొంగరకలాన్ వచ్చారు. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## బోడుప్పల్ అభివృద్ధికి పాటుపడుతా..!

### డ్రైనేజ్ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేయర్ అజయ్

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 14 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ ద్వారకానగర్ కాలనీ లో 29 లక్షల నిధులతో డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, లావణ్య శేఖర్ రెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, సుమన్ నాయక్, వెంకటేష్ గుప్త, కొత్త కిషోర్ గౌడ్, పొన్నం తరుణ్ గౌడ్ మరియు మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నటుడు రాజేంద్రప్రసాద్ను పరా మర్శించిన మాజీమంత్రి కేటీఆర్, ఎమ్మెల్యేలు

కూకట్ పల్లిబీ అక్టోబర్ 14(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని సినీ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం క్యారెక్టర్ నటుడు రాజేంద్రప్రసాద్ ను ఆయన స్వగృహంలో మాజీమంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గాయత్రి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ తో పాటు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద, మాజీ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శ్రద్ధాంజలి ఘటించి రాజేంద్రప్రసాద్ దంపతులను ప్రమర్శించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 15 అక్టోబరు 2024

## 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో అంబోజుకు సిల్వర్ మెడల్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- మలేషియా లోని కౌలానాపూర్ ఎం ఎస్ ఎన్ స్టేడియంలో జరిగిన 36 వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో ఇండియా టీం తరపున పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ ఆంబోజు అనిల్ కుమార్ 4ఐ 400 మీటర్ల రిలే పరుగులలో వెండి పతకం సాధించారు. ఈ సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ శర్మ సెక్రెటరీ రాంగోపాల్ శర్మ లు ఆంబోజు అనిల్ కుమార్ ను అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆంబోజును పలువురు క్రీడాకారులు క్రీడాభిమానులు అభినందించారు.



## విజయనగరంలో పీఎంజే జువెల్స్ షోరూమ్ ఘన ప్రారంభం

దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రజాధరణ పొందిన జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెల్స్ తమ షోరూమ్ ను విజయనగరంలో ప్రారంభించింది. దక్షిణ భారతం, అమెరికాలో ఉన్న పీఎంజే 39 పైచిలుకు స్టోర్లలో ఇది కొత్తది. ఈ బ్రాండ్ దూకుడైన విస్తరణ ప్రణాళికలలో భాగంగా దీన్ని విజయనగరంలో ఏర్పాటు చేశారు. పీఎంజే జ్యువెల్స్ ఆంధ్రప్రదేశ్ అధినేత హైదర్ అలీ, డైరెక్టర్ ఆనంద్ జిలగం, పీఎంజే జ్యువెల్స్ విజయనగరం స్టోర్ మేనేజర్ బి. అనంత్ కుమార్ తో కలిసి విజయనగరం ఎమ్మెల్యే శ్రీమతి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఈ కొత్త స్టోర్ని ప్రారంభించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గం కన్వీనర్ ఎడ్ల జోగిరెడ్డి



కరీంనగర్ అక్టోబర్ 14(వాయిస్ టుడే)తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానకొండూరు నియోజకవర్గ కన్వీనర్ ఎడ్ల జోగిరెడ్డి నియామకం. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రానికి చెందిన ఎడ్ల జోగి రెడ్డి గత రెండు దశాబ్దాల క్రితం తెలంగాణ ఉద్యమం పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమ పోరాట సమయంలో అనేక మంది మహానేతలు, నాయకులతో కలిసి ఉద్య మంలో పాల్గొని చురుకైన పాత్ర పోషించారు. తెలం గాణ ఉద్యమంలో ఎడ్ల జోగిరెడ్డి చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానకొండూరు నియోజక వర్గం కన్వీనర్ ఎడ్ల జోగి రెడ్డిని నియామకం చేసినట్లు సోమవారం పత్రిక ప్రకటనలు ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్ల జోగిరెడ్డి మాట్లాడుతూ. నా నియామకానికి సహకరించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్, జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి లతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులకు, జిల్లా బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం పుట్టి దాదాపు 23 ఏళ్లు పూర్తిగా అయ్యింది అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం అస లైన తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరులు వారి కుటుంబాలను విస్మరించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులు, అమరవీరులు, ఉద్యోగ సంఘాలతో పాటు కుల,మతాలకతీతంగా సబ్బండ వర్గాల పోరాటంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారి అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో చురు కైన పాత్ర పోషించిన మహానేతలు, అమరవీరులు, ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులను విస్మరించిందన్నారు. దాని ఫలితమే ఇటీవల టి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిందని అన్నా రు. కనీసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తెలం గాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులు, అమరవీరులు వారి కుటుంబాలు, నాయకులను, కార్యకర్తలను, జర్నలిస్టులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి,అన్ని రకాలుగా సహాయ, సహకా రాలు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.



## పూలే విగ్రహాన్ని ధ్వసం చేయడంపై ప్రజా సంఘాల నిరసన

హుజూరాబాద్ అక్టోబర్ 14 (వాయిస్ టుడే): వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వసం చేయడంపై నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ సందెల వెంకన్న ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %ొ%మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాలను కూల్చడం,ధ్వసం చేయడం వల్ల మహాత్ముల చరిత్రను చెరిపి వేయలేరని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల చైతన్యం కోసం ఎంతో పాటు పడ్డారని అన్నారు. మహాత్ముల విగ్రహాలను కూల్చి వేస్తున్న, ధ్వసం చేస్తున్న సంఘవిద్రోహ శక్తులపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, పసుల స్వామి, మాడుగుల ఓదెలు, ములుగు రవి, ఏనూరి అశోక్, తాళ్లపల్లి అమరేందర్, కోడూరి సమ్మయ్య, చల్లూరి రాజు, సిరికొండ సమ్మయ్య, గిరవేణి శ్రీకాంత్, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**100రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రజలను నట్టేట మోసం చేసింది.**

**300 రోజులైనా ఆరు గ్యారంటీలకు అతి గతి లేకుండా పోయింది**

**ప్రజాపాలన దరఖాస్తులెన్ని పరిష్కరించారు.**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్ అక్టోబర్ 14(వాయిస్ టుడే)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 300 రోజులు గడిచిన , ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ముఖ్యంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసి, ప్రజల వ్యతిరేకతను మూట గట్టుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం రోజున వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ ముగింపుకు సమయం దగ్గర పడిందని , వీణవంక మండలంలోని నాయకులు , కార్యకర్తలందరూ మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాంను సక్సెస్ చేయాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరించి , బిజెపి సభ్యత్వ నమోదులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కోసం అన్ని వర్గాల ప్రజల ఓట్లను దండుకోవడానికి 420 హామీలను, రకరకాల డిక్లరేషన్లతో ప్రజలను మభ్య పెట్టే రీతిలో మేనిఫెస్టోను రూపొందించిందన్నారు. అధికారంలోకి వచ్చి 300 రోజులు గడిచిన మేనిఫెస్టో లో ని అంశాలను నెరవేర్చకుండా దాటవేతధోరణి అవలంబిస్తుందన్నారు. ముఖ్యంగా సీజన్ ముగిసిన రైతు భరోసా సహాయం అందించలేదని, రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తించలేదన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగుల భర్తీ కార్యక్రమం అటకెక్కిందన్నారు. వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్లను పెంచలేదని, మహిళలకు ఇస్తామన్న రూ.2500 నేటికీ అందించకుండా అర్హులైన మహిళలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అనేక చెప్పుకుంటూ వెళితే కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా చెప్పిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. హామీలను అమలు కోసం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరించి నెలలు గడిచిపోయిందని, వాటినీ ఎందుకు స్వీకరించిందో..? దరఖాస్తుల పరిస్థితి ఏంటో తెలియని పరిస్థితి ఉందన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజుకో రాజకీయడ్రామా చేస్తుందన్నారు. ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ కు, టైంపాస్ రాజకీయాలకు కాంగ్రెస్ అలవాటు పడిపోయిందన్నారు. కులగణన పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ ఓ డ్రామా చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్ చెన్నమధవుని నర్సింహ రాజు మండల ప్రధాన కార్యదర్శి సదానందం నాయకులు గణపతి సారయ్య ఎంపీటీసి మోరే స్వామి బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ యూసూఫ్‌పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

### టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్, సిపికి వినతి

కరీంనగర్ అక్టోబర్ 14(వాయిస్ టుడే)జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీస్ స్టేషన్లో పెట్టిన అక్రమ కేసును తొలగించి, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతి, కే బాపూరావు లు డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మరియు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతిలను కలిసి వినతి పత్రాలు అందజేశారు. కేసుకు సంబంధించిన వివరాలను కలెక్టర్, సిపి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదు. ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చట్ల శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్, నరేష్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, వేములవాడ పట్టణ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్ జర్నలిస్టులు, అంజయ్య, శంకర్ రెడ్డి, రవీందర్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీల నరకయాతన - మత్తు మందు ఇవ్వలేక నిలిచిన ప్రసూతి ఆపరేషన్లు



హుజురాబాద్ అక్టోబర్ 14 (వాయిస్ టుడే): నియోజక వర్గం లో పెద్ద దిక్కుగా ఉన్న ఏరియా ఆసుపత్రిలో నాలుగు గంటల పాటు గర్భిణీలు నరకయాతన అనుభవించారు. గైనకాలజీ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ మత్తు మందు ఇచ్చే వైద్యుడు అందుబాటులో లేక ఆపరేషన్ల కోసం పురిటి నొప్పులతో నాలుగు గంటలు గర్భిణీలు ఎదురు చూశారు. వారి గోడును పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రసూతి కోసం వచ్చిన వెన్నంపల్లి, బోర్నపల్లి తదితర గ్రామాల నుంచి వచ్చిన ఆరుగురు గర్భిణీల బంధువులు వారి ఇబ్బందిని చూసి సిబ్బందితో గొడవకు దిగారు. ప్రసూతి చేస్తామని ఉదయం 10 గంటలకు ఏం తినకుండా ఖాళీ కడుపుతో రమ్మనడంతో గర్భిణీలు వచ్చి యూరిన్ బ్యాగ్ తో బెడ్లపై పడుకున్నారు. వైద్యులను అడిగితే 12 గంటలకని తర్వాత రెండు గంటలకు అని సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా ఆపరేషన్ చేయలేదని వారు రోధించారు. గర్భిణీల బంధువులు సూపరిండెంట్, ఆర్ఎం, డీఎంహెచ్వో కు ఫోన్ చేసిన సరైన సమాధానం చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మత్తు డాక్టర్ తీరిగ్గా సాయంత్రం 5 గంటలకు రావడం తో యధావిధిగా ఆపరేషన్లను నిర్వహించారు. హుజూరాబాద్ నియోజక వర్గం లో పెద్ద ఆసుపత్రిలోనే ఇలా ఉంటే ఇక మిగతా మండలాల్లోని ఆసుపత్రిల్లో పరిస్థితి ఎంటా అని సర్వత్రా భయం నెలకొంది.

## పద్మశాలిలు రాజకీయంగా ఎదగాలి

**అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి**



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 14: ఉమ్మడి వరంగల్ జిల్లా పోపా,ఆధ్వర్యంలో పద్మశాలి విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమం సోమవారం నాడు కొత్తవాడ పద్మశాలి భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి హాజరై నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో పద్మశాలి లు మెజారిటీ వాటా కలిగి ఉన్నారని, పద్మశాలి రాజకీయంగా, ఆర్థికంగా, సామజికంగా ఎదగాలని భవిష్యత్తు రాజకీయాలకు విద్యార్థిని విద్యార్థులు కూడా సమాయత్తం కావాలని అయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మరొక అతిథి పద్మశాలి ప్రాంతీయ తెలంగాణ అధ్యక్షులు కమ్మర్త మురళి మాట్లాడుతూ పద్మశాలీలలో మేధావి వర్గం ఎక్కువ ఉంటుందని ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్ ఇంజనీరింగ్ వృత్తిలాగే రాజకీయ వృత్తి కూడా చేపట్టాలని అధికారం ఉంటేనే బీసీలు కూడా ఎదుగుతారని అన్నారు. విశిష్ట అతిథి శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదువులో రాణించాలని తోటి పద్మశాలి కుల బంధువులందరికీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. వరంగల్ జిల్లా పోపా అధ్యక్షులు గుండు కామేశ్వర్ మాట్లాడుతూ, పద్మశాలీలు ప్రతిభగల వారు ఎక్కువ ఉంటారని, విద్యార్థులలో ప్రతిభ వెలికి తీసి పేద కుటుంబాలకు అండగా పోపాఉంటుందని, ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులను పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతిభ అవార్డ్స్ కమిటీ చైర్మన్ గోషికొండ సుధాకర్. పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, సాంబారి, సమ్మారావు, కుసుమ సతీశ్, గుండేటి నరేంద్ర కుమార్, పోప జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్ రాష్ట్ర ప్రతినిధులు, మాటేటి అశోక్ కుమార్ ధర్మపురి రాజ గోవిందు, బాల్నేరామయ్య, రెడ్డి అనిల్, మెరుగు సుభాష్ గుండు రవి మాటేటి సంతోష్, తుమ్మ రమేష్ బైరి శ్యాంసుందర్ చెన్నూరి రమేష్, గుండేటి సతీష్, వట్నాల సత్యనారాయణ, పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు వాడ్నాల నరేందర్, గోరంటల రాజు భేతి అశోక్, వంగరి వేణు ,మౌళి, మంత్రి లింగమూర్తి, డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ మహేశ్వర్, డాక్టర్ వైద్యం గౌతం, డాక్టర్ అంబటి అజయ్, డాక్టర్ దుస్సా వినోద్, డాక్టర్ దిడ్డి నిశాంత్, డాక్టర్ అభిలాష్ ఏసిపి సత్యనారాయణ, చిలుక మారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు



దసరా పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్ లోని వారి వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.
– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ని, హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. – భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

# ప్రజావాణి పిటిషన్లు త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 14: జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డిఓ కృష్ణవేణి , జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడమైనది. ప్రజావాణి లో మొత్తంగా 58 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కరించ గలిగిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, పరిష్కరించేందుకు వీలుగాని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారులకు వివరించి చెప్పే ప్రయత్నం చేయాల్సిందిగా జిల్లా అధికారులకు సూచించారు.

ప్రజావాణి వేదికగా భానోత్ వీరన్న, నెక్కొండ మండలం దరఖాస్తుదారుడు ధరణి కరెక్షన్ నిమిత్తం దరఖాస్తు రాగా, పరిష్కరించేందుకు ధరణి ఆపరేటర్ చక్రధరకి పురమాయించగా వారు వెంటనే పరిష్కరించడం జరిగింది. అందుకు దరఖాస్తుదారుడు జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారం లోగా కాటన్, ప్యాడి కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించుట ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గతంలో కంటే ఈ సారి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసేందుకు వేరు వేరు కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజావాణిలో వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తంగా రెవెన్యూ శాఖ కి సంబంధించిన దరఖాస్తులు రాగా , మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు ఆదేశించడమైనది.

ఎంజీఎం, సి కేయం, ఏనుమాముల మార్కెట్ యార్డులలో ఇంద్ర మహిళా క్యాంటీన్ ఏర్పాటుకి లీడ్ బ్యాంక్ మేనేజర్, జి .యం ఇండస్ట్రీస్, డిఆర్డిఓ పిడి గార్లబ్ సమన్వయంతో మహిళా సంఘాలకు చేయూతనిచ్చేదిశగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్, వరంగల్ తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ , కలెక్టరేట్ సూపర్డెంట్ రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
14 Oct 2024 - Page 7

### నోరు తెరిచిన మ్యాన్ హెూల్..
### పట్టించుకోని అధికారులు

రామకృష్ణాపూర్ అక్టోబర్ 13 ( వాయిస్ టుడే ): రామకృష్ణాపూర్ పట్టణంలోని అంగడి బజార్ ఆదివారము వారంతపు సంతలో తెరిచి ఉన్న మ్యాన్ హెూల్ ప్రమాదకరంగా మారింది. ఆదివారం వారాంతపు సంత కావడంతో రద్దీగా ఉంటుంది. పట్టణంలోని ప్రజలు కూరగాయలు ఇతర నిత్యవసర వస్తువుల కొనుగోలు కోసం ప్రతి ఆదివారం జరిగే సంతకు వందల సంఖ్యలో పట్టణ ప్రజలు వస్తూ ఉంటారు. రద్దీగా ఉండే ప్రాంతంలో వాటర్ ట్యాంక్ కి కూత వేటు దూరంలోనే మ్యాన్ హెూల్ మూత వేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. మ్యాన్ హెూల్ తెరిచి ఉండడంతో ప్రజలు పెద్దఎత్తున అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలా రద్దీగా ఉండే ప్రాంతంలో మ్యాన్ హెూల్ తెరిచి ఉండడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యం పై పట్టణ ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సంతకు వచ్చే ప్రజలు పొరపాటున అందులో కాలు జారి పడితే ఇగ దెబ్బకు కైలాసమే అంటున్నారు. ఇంకా ఎక్కువగా మూగ జీవాలు ఇక్కడ సంచరిస్తూ ఉంటాయి. సంతలో వారం వారం వసూళ్ల పర్వం నడుస్తున్నా జాగ్రత్త విషయంలో వారు కూడా విఫలం అయ్యారనే తెలుస్తుంది. ఈ విషయమై సంత నిర్వాహకులు, సింగరేణి సివిల్ అధికారులు వెంటనే స్పందించి పెను ప్రమాదం సంభవించే లోపే తగు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వాయిస్ టుడే కథనానికి స్పందించిన అధికారులు

రామకృష్ణాపూర్ అక్టోబర్ 14 (వాయిస్ టుడే) రామకృష్ణాపూర్ పట్టణంలోని అంగడి బజార్ వారాంతపు సంతలో 'నోరు తెరిచిన మ్యాన్ హెూల్ ' అనే వాయిస్ టుడే ప్రచురించిన కథనానికి సింగరేణి సివిల్ అధికారులు స్పందించి, మ్యాన్ హెూల్ పై మూత ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## నిలబెట్టుకోలేని వాగ్దానాలతో మంత్రిగా కొనసాగటం న్యాయమా? తుమ్మల..



సూర్యాపేట ,అక్టోబర్ 14(వాయిస్ టుడే ప్రతినిధి). రైతు రుణమాఫీపై వాగ్దానాన్ని నిలబెట్టు కోలేకపోతూ రోజుకో మాట మార్చుతూ మంత్రిగా కొనసాగటం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు న్యాయం కాదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వాగాంబదరంలో శూరత్వమే తప్ప చేతల్లో ప్రయోజనం చూపటం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి ఇన్నేండ్లుగా తన రాజకీయ జీవితంలో సమర్థుడిగా పేరు తెచ్చుకున్న తుమ్మల నేడు రేవంత్ రెడ్డి స్వార్ధ, మోసపూరిత రాజకీయాల బురదను అంటించుకొని ప్రజల ముఖ్యంగా రైతుల అభిమానానికి దూరం అవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ గురించి ఈ పది నెలల కాలంలో రేవంత్ రెడ్డి చెప్పిన మాట మీద ఏనాడూ నిలబడక పోగా మాటలు మార్చుతూ రైతుల్ని నానా ఇబ్బందులకు, వ్యయప్రయాసలకు గురి చేస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల ముందు సోనియా పుట్టిన రోజున రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి ఐన తరువాత వచ్చే సోనియా గాంధీ పుట్టిన రోజున అప్పు తెచ్చి రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామనటం ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనమని చెప్పారు. తుమ్మలకు ఏమాత్రం నీతి, నిజాయితీ, వ్యక్తిత్వం ఉన్నా రుఫీమాఫీ డబ్బులు తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, చేతగాని పక్షంలో మంత్రి పదవికి రాజీనామా చేసి రైతుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు.



## జ్యోతి రావు పూలె విగ్రహం ధ్వంసంచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ /కోహెడ)అక్టోబర్ 14:వరంగల్ జిల్లా శాయంపేట గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే తలను.నరికిన దుండగులపై వెంటనే వరంగల్ సిపి చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బస్వాపూర్ దళిత బహుజన నాయకులు తీవ్రంగా ఖండించారు మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అయినటువంటి మహనీయుని తల తీసేసిన దుండగులను వెంటనే ఉరితీయాలి కఠినంగా శిక్షించాలని బస్వాపూర్ మాజీ సర్పంచ్ చింతకింది బాలనర్సు పూసల సంఘం నాయకులు తుపాకుల సాగర్ సోషల్ మీడియా కన్వినర్ మంకాల రమేష్ జ్యోతి ఆంజనేయులు మంద లింగం తీవ్రంగా ఖండించారు.

## ముఖ్యమంత్రి కప్ -2024లో భాగంగా టార్చ్ రిలే ర్యాలీ



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 14) ముఖ్యమంత్రి కప్పు 2024 లో భాగంగా ఎల్బీ స్టేడియం హైదరాబాద్ నుండి టార్చ్ రిలే ర్యాలీ అక్టోబర్ మూడవ తేదీ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ ర్యాలీ 33 జిల్లాలలో పర్యటిస్తూ ములుగు జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి మంగళవారం ప్రవేశించడం జరుగుతుంది. ఈ టార్చ్ ర్యాలీకి ఆహ్వానం పలుకుతూ మంగళవారం రోజున ఉదయం 6 గంటలకు కొత్తగూడెం సెంట్రల్ పార్క్ నుండి ప్రకాశం స్టేడియం వరకు టార్చ్ రిలే ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా లోని అధికారులు, పీఈటీలు, పీడీలు, అన్ని క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థులు, యువజన సంఘాలు, ఎన్ సి సి /ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కోట రాంబాబు అరుణలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



మధిర అక్టోబర్ 14 వాయిస్ టుడే : సోమవారం కెవిఆర్ హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అరుణ కుమారి పెళ్లిరోజు సందర్భంగా సోమవారం ఘనంగా వారిని కెవిఆర్ హాస్పిటల్ నందు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్, కొమ్ము శ్రీనివాసరావు, కోట జయరాజు, రుద్రపోగు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు చింతరాల శ్రీనివాసరావు, కనకం ముత్తయ్య, గుండ్ల రత్నబాబు, మాగీ ముఖేష్, నారపోగు సైదులు, ఇరుగు పుల్లారావు, బొబ్బిళ్ళ పాటి క్రిస్టోఫర్, వేల్పుల పవన్ కళ్యాణ్, మోహన్, తదితరులు పాల్గొని కోటా రాంబాబు అరుణ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## "యస్.యస్ ఇన్‌ఫ్రా డెవలపర్స్" పై చర్యలు తీసుకోండి

**మా భూమి మీదకు వెళ్లనివ్వడంలేదు..**

**అక్రమంగా భూమిని కబ్జాచేశారు.. గ్రీవెన్స్‌లో భాధితుల ఫిర్యాదు**

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: తమకు చెందిన భూమిని అక్రమంగా కబ్జాచేస చుట్టు గోడకట్టి ఇప్పుడు తమను భూమి మీదకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని భాదిత దళితులు సోమవారం మునిసిపల్ అధికారులకు ఫిర్యాదుచేశారు. భాదితులు మాతంగి మరియా చెప్పిన వివరాల ప్రకారం ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారు సర్వేనంబర్ 342,350,351,352 లో నాకు గతంలో 15ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా నా భర్త క్రీ.శే మాతంగి సుధాకర్ చనిపోకముందు మా అవసరాల నిమిత్తం 2004 సం.లో ముస్కుల కృష్ణారెడ్డి అనే వ్యక్తికి 13 ఎకరాల 16 గుంటలు అమ్మినారు. ఇంకా నాకు సర్వే నెం. 350/అ/3, 343/1/ఆ/2 2 ఎకరాల 12 గుంటలు నాకు ఉంది. అయితే కొద్దిరోజులకు "యస్.యస్ ఇన్‌ఫ్రా డెవలపర్స్" యాజమాని కృష్ణారెడ్డి ఏపూరి శ్రవణ్ కుమార్ రెడ్డి, సురేందర్ రెడ్డి అనే వారికి డెవలప్‌మెంట్ కోసం అట్టి భూమిని ఇవ్వగా వారు మాకు మిగిలిన 2ఎకరాల 12 గుంటల భూమిని కూడా అక్రమంగా కబ్జాచేసి గోడలు కట్టారు. మేము మా భూమి పైకి వెళ్తుంటే మమ్మల్ని అడ్డుకొని నీ మొత్తం భూమిని నీ భర్త మాకు ఎప్పుడో అమ్మివేసాడు.. నీవు ఈ భూమి జోలికి రావద్దు అని వితంతు మహిళనని చూడకుండా నాపై దౌర్జన్యము చేస్తున్నారని భాధితురాలు అధికారులతో ఆవేదన వ్యక్తంచేసింది. తనకు 5 గురు అడపిల్లలు ఒక అబ్బాయి ఉన్నారని, కుటుంబ బాధ్యత నాపైనే ఆధారపడి ఉందని, దళితులమైన మాకు కేవలం ఆ 2ఎకరాల భూమి మాత్రమే మిగిలి ఉందని వితంతువునైన తనకు అధికారులు న్యాయం చేసి ఎస్.ఎస్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ పై కఠినచర్యలు తీసుకోవాలని మాతంగి మరియ గ్రీవెన్స్ సెల్ లో అధికారులను వేసుకున్నారు.



## మాదాపురంలో వరి పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయశాఖ అధికారులు

ముదిగొండ మండలం అక్టోబర్ 14 వాయిస్ టుడే : సోమవారం నా కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే.రవికుమార్,శాస్త్రవేత్త పి ఎస్ ఎమ్ ఫణీశ్రీ మరియు ముదిగొండ మండల వ్యవసాయ అధికారి సరిత ముదిగొండ మండలంలోని మాదాపురం గ్రామంలో వరి పంటను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.

**వరి:–** చాలా పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలి. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా ఆఖరి దఫాగా పొటాష్ ఎరువును (15–20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలి.తాత్కాలికంగా నత్రజని సంబంధిత ఏరువులను వేయడం ఆపాలి. పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలి. అలాగే వరిలో సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. విస్తారంగా వర్షాలు కురిసి మరియు గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ ఉధృతిని గమనించడం జరిగింది. చివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 20–25 కిలోలు మించి వేయరాదు. దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా అరగట్టాలి. ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిల్ల మరియు పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20–25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.485 మి.లీ. లేదా ఎథిప్రోల్ ం ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుందని తెలిపారు.

## ముదిగొండ నూతన విద్యుత్ శాఖ ఏడీఈ గా బి.రామకృష్ణారావు



ముదిగొండ మండలం అక్టోబర్ 14 వాయిస్ టుడే : సోమవారం విద్యుత్ శాఖ లో బదిలీల సందర్భంగా ముదిగొండ ఏడీఈగా పనిచేస్తున్న బి.బీంసింగ్ కి పెనుబల్లి ఏడీఈగా బదిలీ కావడం జరిగింది వారి స్థానంలో వైరా ఏడీఈగా పనిచేస్తున్న బి.రామకృష్ణారావు సోమవారం విద్యుత్ శాఖ ముదిగొండ ఏడీఈగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు పలువురు వచ్చి ఏడీఈని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పూల బొకేలు ఇచ్చి వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా నూతన ఏడీఈ రామకృష్ణారావు మాట్లాడుతూ ముదిగొండ మండల ప్రజలకు,రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయాలు,సమస్యలు లేకుండ చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ బీ భీంసింగ్,కిరణ్ చక్రవర్తి, ఏఈ మేకపోతుల శ్రీనివాస్, వి.నారాయణ, కే.రామారావు మరియు ఎస్.రామారావు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 15 అక్టోబరు 2024

## అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లో ప్రవేశాలు

### ఐటిఐ ప్రిన్సిపల్ బడుగు ప్రభాకర్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 14) మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటుచేసిన 6 కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లో అత్యధిక కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(1 సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్(1 సంవత్సరం), ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ (1 సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ ( మెకానికల్) (2 సంవత్సరాలు ), అడ్వాన్స్ సిఎంసి మిషనింగ్ టెక్నీషియన్(2 సంవత్సరాలు ), మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ (2 సంవత్సరాలు), కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసుకున్న వారు. ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ప్రవేశం పొందదలిచినవారు. హెచ్ టి టి పి// ఐటిఐ. తెలంగాణ.జి ఓ వి. ఇన్ ఆన్లైన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కి వచ్చి ప్రవేశం పొందగలరు. ఈ అవకాశాన్ని పినపాక నియోజకవర్గం లోని యువతి యువకులు సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

## పిజిఆర్ఎస్లో 120 అర్జీలు

### డి ఆర్వో జి నరసింహులు



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి 120 అర్జీలను స్వీకరించినట్లు అర్జీలను స్వీకరించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం టూరిజం రీజినల్ డైరెక్టర్ బి స్వామి నాయుడుతో కలిసి ఆర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యల పట్ల క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి పరిష్కారం చేసే దిశగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సంబంధిత అంశాలపై ఆర్డీవోలు సంబంధిత మండల తాసిల్దారులకు దిశా నిర్దేశం చేయాలని తెలిపారు. రెవెన్యూ 47 , వ్యవసాయ శాఖ 22 , పోలీసు 15 , పంచాయతీ రాజ్ 9 , ఇతర శాఖలకు సంబంధించిన 27 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించినట తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నల్లమోతు సిద్ధార్థ




మిర్యాలగూడ అక్టోబర్ 14( వాయిస్ టుడే) మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు నకిరేకల్ రాబర్ట్ ప్రసన్న ల కుమార్తె మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవించడంతో మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ చిన్నారిని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ రాష్ట్ర అధ్యక్షుడు అమరార పు తిరుమలేష్, కుక్క డం మాజీ ఎంపీటీసీ శర్మ, తెలంగాణ సాంస్కృతిక కళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు రామ కమలహాసన్, ఎన్ ఎస్ ఏ జిల్లా నాయకులు నగరికంటి భాస్కర్, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు నందిపాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## ఘనంగా దుర్గామాత నిమర్జనం వేడుకలు

### అంగరంగ వైభవంగా ఊరేగింపు



వాయిస్ టుడే అక్టోబర్ 14( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ జగదేవపూర్ దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మండల పరిధిలోని పలుగు గడ్డ గ్రామం లో శ్రీ దుర్గా మాత యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గామాత అమ్మవారి విగ్రహం సోమవారం అంగ రంగ వైభవంగా ఊరేగింపు కనుల పండుగ గా కొనసాగింది. అంతకుముందు శ్రీ దుర్గ మాత యూత్ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో చిన్న పెద్ద యువత అందరి సమక్షంలో సంప్రదాయంగా గంగమ్మ ఒడికి సాగనంపారు ఆటపాటలు కోలాటాలు డప్పు చప్పులతో అమ్మవారిని ఘనంగా ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 1 మొదటి సంవత్సరం దుర్గా మాత అమ్మవారి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా నవరాత్రులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించామని 10 రాత్రులు ముగించుకొని సోమవారం రోజున అమ్మ వారిని నిమర్జనం చేస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు దాండియా ఆడుతూ చిన్నారులు,డిజె స్టెప్పులతో అలరిస్తూ అంగరంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.



# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 14) సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..**

టేకులపల్లి మండలం పాను గోతు తండాకు చెందిన భూక్య మంగి భర్త భూక్య బాలు ( వికలాంగుడు) మాకు సరైన ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలంగాణ ప్రభుత్వం ఇల్లు కొరకు పెట్టే ఏ పథకానికి అయినా మమ్మల్ని మొదటి విడతలోనే అర్హులుగా ప్రకటించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం హౌసింగ్ శాఖకు ఎండార్స్ చేశారు. మణుగూరు విటల్ రావు నగర్ కు చెందిన రావుల కుమారస్వామి వికలాంగుడినైన నేను మణుగూరు మున్సిపాలిటీలో వాటర్ బిల్ కలెక్టర్ గా, వాల్ ఆపరేటర్ గా



విధులు నిర్వహిస్తున్న నాకు మేజర్ ఆక్సిడెంట్ అయినందువల్ల విధులకు రాలేకపోయినాను. మొన్నటి వరకు నా ఉద్యోగం నాకు ఇస్తామని ఇప్పుడు కలెక్టర్ లేదా సబ్ కలెక్టర్ దగ్గర నుంచి లెటర్ తెస్తేనే నీ ఉద్యోగం ఇస్తామని కమిషనర్ ఇబ్బంది పెడుతున్నారని కావున నా ఉద్యోగం నాకు ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తు ని పరిశీలించి తగు చర్య నిమిత్తం మణుగూరు మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు. బొల్లోరి గూడెం న్యూ పాల్వంచ మండలం కు చెందిన బొల్లి రవి గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్ అందడం లేదని మాకు ఫ్రీ కరెంట్ ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖకు కు ఎండార్స్ చేశారు బూర్గంపాడు గ్రామానికి చెందిన గోనెల బ్రహ్మం 0.1600 కుంటలకు పాస్ బుక్కులో తప్పులను సరి చేయుటకు దరఖాస్తు చేసి ఉన్నానని దరఖాస్తు చేసుకొని మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు ఎటువంటి పాస్ బుక్ సరి కాలేదని తాసిల్దార్ కార్యాలయంలో ఈ విషయం గురించి అడగగా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నదని నా యొక్క పాసుబుక్కులో త్వరితగతిన తప్పులను సరి చేపించి న్యాయం చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈడియం కు ఎండార్స్ చేశారు. దేగల నాగమణి భర్త సయ్యద్ రషీద్ ఇల్లందు మండలం సూది మల్ల గ్రామం వారు కుటుంబ పోషణ నిమిత్తం టైలరింగ్ పనిచేస్తున్నామని, మా వృత్తికి అవసరమైన కుట్టు మిషన్ కొనుగోలుకు రుణ సహాయం కోసం చేసుకున్న దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఎస్సీ సంక్షేమ ఎండార్స్ చేయడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రాష్ట్ర స్థాయి సదస్సు.. పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ..

కాకినాడ, అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్లోని రెండు ఐఎఫ్టియు సంఘాలు ఉమ్మడి రాష్ట్ర స్థాయి సదస్సు ఈనెల 18న విజయవాడలో నిర్వహిస్తున్నట్లు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షు జె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్లు, కరపత్రాలను సోమవారం సాయంత్రం ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు, మూడు నేర చట్టాలు రద్దు చేసే వరకు, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ నిలిపివేసే వరకు తమ పోరాటం సాగుతుందని, విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ఆపాలని, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్ వంటి స్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి కార్మికునికి నెలకు 26వేల రూపాయలు జీతం చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తెచ్చి, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణరంగ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కే నరసింహ, బొడ్డు సత్యనారాయణమూర్తి, పి నాగేశ్వరరావు, రాఘవ, ఎల్లారావు, రాజేష్, నూకరాజు, అనూక్ తదితరులు పాల్గొన్నారు.





## తుఫాను నేపథ్యంలో రైతాంగం అప్రమత్తంగా ఉండాలి

రాజమండ్రి, అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ అధిక వర్షాలు హెచ్చరికల నేపథ్యం లో జిల్లాలోని రైతాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు సూచించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ (సార్వా ) పంట కోతకు సిద్ధంగా ఉందని ఈ క్రమంలో సన్న రకాలయిన పి ఆర్ 126, ఆర్ పి బయో , ఇప్పటివరకు సుమారు 418 హెక్టార్ల వరకు కోతలు జరిగినట్లు , ఇందులో ఓపెన్ మార్కెట్ లో అమ్మకాలు జరుగు చున్నప్పటికి , గిట్టుబాటు ధర కలిగి ఉండే విధంగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూర్చిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా సురక్షితమైన ప్రదేశాలలో వుండే ఏర్పాట్లు చేసుకోవాలి అని ఆయన సూచించారు. ప్రస్తుతం , వర్షాలు అధికంగా వున్నప్రదేశాలలో ఖరీఫ్ సీజన్ కోతలు పూర్తి స్థాయిలో నిలుపుదల చేయాల్సి ఉందన్నారు. పొలంలో నీరు నిలవకుండా, నీరు బయటకు పోయే విదముగా తగు డ్రైనేజీ పారుదల వ్యవస్థ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మరీ అధికంగా వర్షం పడినట్లయితే, వర్షం తగ్గిన వెంటనే 5% ఉప్పు ద్రావణాన్ని కాంకులపై పడేవిధముగా పిచికారి చేసి, పక్వానికి వచ్చిన పంటను సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రజావాణిలో 32 ధరఖాస్తులు స్వీకరణ

**ధాన్యం, ప్రత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి**

**మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేయాలి**

**గ్రామాలలో, మున్సిపాల్టీలలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి**

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ,అక్టోబర్ 14(వాయిస్ టుడే ప్రతినిధి). : ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రతి మండలంలో సన్న రకం వడ్లకి, దొడ్డు రకం వడ్లకి విడివిడిగా ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని 15 రోజులలో అన్ని కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.

జిల్లా లో ప్రత్తి కొనుగోలు చేయుటకు ఏడు మిల్లులు ఏర్పాటు చేయటం జరిగిందని అన్ని మిల్లులకి సూచనలు ఇవ్వటం జరిగిందని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయటానికి అధికారులు చూడాలని తెలిపారు. జిల్లా లో ఎక్కువ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని ఏమైనా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ ఆదేశించారు. తేమ కొలిచే యంత్రాలు, పాడి క్లీనర్స్ లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో కనీస మౌళిక వసతులు, టార్పలీన్ పట్టాలు ఏర్పాటు చేయాలని డి ఆర్ డి ఎ పిడి కి సూచించారు.

మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలకి సంబందించి క్షేత్ర స్థాయి లో పర్యటన లు చేస్తూ మండల స్థాయి బృందాలతో కలిసి ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు అందించాలని తెలిపారు. అలాగే ప్రత్యేక అధికారులు మండలాలలో, గ్రామాలలో వారం లో రెండు రోజులు పర్యటనలు చేస్తూ అభివృద్ధి పనులు,శానిటేషన్, హెల్త్,పాఠశాలలు కి సంబందించిన పనులపై నివేదికలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ లు ఏర్పాటు చేయుటకు జి ఓ విడుదల చేసిందని గ్రామాలలో, మున్సిపాల్టీ లలో త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కింద నియోజకవర్గానికి ఒక్క గ్రామం, ఒక్క వార్డు సర్వే పూర్తి చేసి ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయటం జరుగుతుందని మిగిలిన గ్రామాలలో కూడా త్వరలో సర్వే జరుగుతుంది కాబట్టి అధికారులు జిల్లా మొత్తానికి సర్వే కి సంబంధించి ప్రణాళికలు యుద్ధప్రతిపాదికన సిద్ధం చేయాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేస్తూ పరిష్కరించాలని అన్నారు.

తహసీల్దార్ లు అందరు ఎస్ ఎస్ ఆర్, స్పెషల్ క్యాంపెనింగ్ డే స్ నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దసరా పండుగ సెలవులు పూర్తి అయి మరల రెసిడెన్సియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ప్రారంభం అవుతాయి కాబట్టి జిల్లా సంక్షేమ అధికారులు పరిశీలించి రెసిడెన్సి యల్ పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంబానికి సిద్ధం చేయాలని తెలిపారు. నేటి ప్రజావాణి లో భూ సమస్య లకి సంబదించి 9 ధరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి 6,డి ఆర్ డి ఎ కి 3 ధరఖాస్తులు, వ్యవసాయ శాఖ కి 3 ధరఖాస్తులు,డి డబ్ల్యూ ఓ కి 2 ధరఖాస్తులు,ఇతర శాఖలకి సంబంధించి 9 ధరఖాస్తులు, మొత్తం 32 ధరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,డియంహెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డిసిఓ పద్మ, డిఏఓ శ్రీధర్ రెడ్డి,సంక్షేమ అధికారులు శంకర్, లత,జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18న కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలు

హైదరాబాద్ ,అక్టోబర్ 14(వాయిస్ టుడే ప్రతినిధి). అక్టోబర్ 18న సుందరయ్య కళా నిలయంలో కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాల సందర్భంగా తెలంగాణలో పదేండ్ల ప్రయాణం- కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశంపై రాష్ట్ర సెమినార్ నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రెస్ మీట్ లో తెలిపారు. దీనికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ , ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్ , మాజి ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, బీసీ కమిషన్ సభ్యులు రంగు బాల లక్ష్మి, టాడి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ,వివిధ గౌడ కల్లుగీత సంఘాల నాయకులు హాజరవుతున్నరు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పది సంవత్సరాల కాలంలో కల్లుగీత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం సంఘం కృషి చేసిందన్నారు. వృత్తిలో ఉపాధి, ఆధునీకరణకు అవకాశాలు అంశాలపై రాజకీయ పార్టీలకతీతంగా గీత కార్మికులను సమీకరించి వేలాది మందితో సభలు, సమావేశాలు, ధర్నాలు, బహిరంగ సభలు, నిరాహార దీక్ష లు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఫలితంగా కొన్ని హక్కులు సాధించుకున్నామన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగాం జిల్లాకు పాపన్న పేరు పెడతామని చెప్పడం పోరాట విజయమే అన్నారు. వృత్తి పన్ను రద్దు, ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ పెంపు, నీరా ప్రాజెక్టు, ప్రమాదాలకు గురైన వారికి కార్పొరేషన్ నుండి ఆర్థిక సహకారం అందించడం, కాటమయ్య రక్షణ కవచం లాంటివి సాధించుకున్నామని అన్నారు. గీత కార్మికులకు ఉపాధి మెరుగుపరిచేందుకు భవిష్యత్ కార్యాచరణ ఈ సెమినార్ లో రూపొందిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేండ్ల ప్రయాణం పుస్తకావిష్కరణ,సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం సంఘం లోగో ను ఆవిష్కరణ చేశారు. మిత్రులు, శ్రేయోభిలాషులు ,గీత కార్మికుల పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య, నాయకులు ఎం కృష్ణ స్వామి, బోయపల్లి సుధాకర్, కప్పల లింగం గౌడ్, యం.యాదయ్య, సట్ల ప్రభాకర్, ఆంజనేయులు, నరసింహ్మా,, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## మాయమాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏలూరు జిల్లా ఎస్పీ..

ఏలూరు, అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్ర రావు, ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పబ్లిక్ గ్రీవెన్స (రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు కోసం దళారులు మాటలు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఉద్యోగాలు రావాలి అంటే నోటిఫికేషన్ విడుదల చేస్తారని దానికి ప్రామాణిక పరీక్షలను నిర్వహించి పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని డబ్బులు ఇస్తే ఉద్యోగాలు లభించవని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి మోసాలకు పాల్పడుతున్న వారి మాటలు నమ్మవద్దని ఎస్పీ హితవు పలికారు.

మాయమాటలు చెప్పే వారి వివరాలను దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. తెలియ చేసిన యెడల సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని, సమాచారం అందజేసిన వారి వివరాలు గోక్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమానికి వచ్చిన సుమారు 45 ఫిర్యాదులు పై సత్వరమే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఏలూరు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదిదారు లకు శ్రీ సత్య సాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 15 అర్జీలు

### జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్

రాజమండ్రి, అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఎస్పీ ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస" కార్యక్రమానికి 15 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్, కొట్లాట , దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.



# అధిక వర్షాలు కురవనున్న దృష్ట్యా వరి కోతలు వద్దు

**జిల్లా కలెక్టర్ ప్రశాంతి..**

**రానున్న 4 , 5 రోజుల అత్యంత అప్రమత్తంగా ఉండాలి..**

**రెవిన్యూ,వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**క్షేత్ర స్థాయి రైతులకు అవగాహనా కల్పించాలి**

**జిల్లాలో కొత్తగా జాయిన్ అయిన ఎంపిడిఓ లు తక్షణం కలెక్టర్ రిపోర్టు చెయ్యాలి..**

రాజమహేంద్రవరం, అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో రైతాంగం అప్రమత్తంగా ఉండాలని వరి కోతలను వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఆర్డీవో, మండల ప్రత్యేక అధికారులు , తహసిల్దార్, ఎంపిడిఓ ఇతర క్షేత్ర స్థాయి అధికారులతో అధిక వర్షాలు, తుఫాను హెచ్చరికల నేపథ్యంపై కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, కలెక్టర్ నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ సమావేసానికి మండలస్థాయి అధికారులు ఒక్క చోట నుంచే హజరు కావాలని ఆదేశించారు. జిల్లాలో 2555 మెట్రిక్ టన్నుల ధాన్యం కోతలు జరిగినట్లు తెలుస్తోంది. ఆమేరకు ఆ



ధాన్యం ఓపెన్ మార్కెట్ కు వెళ్లిందా? లేదా అన్నది ? వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారణ చేసుకోవాలన్నారు. వాటి వివరాలు ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చెయ్యాలని పేర్కొన్నారు. పి ఆర్ 126 లేదా ఇతర ఫైన్ వెరైటీ ధాన్యం అమ్మకాలు పై దృష్టి పెట్టాలని అన్నారు. గన్ని బ్యాగుల కేటాయింపులు, వాహనాల ఏర్పాటు, హమాలీలు, ఆర్ ఎస్ కె లలో మౌలిక వసతులు పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు

పల్లె పండుగ కార్యక్రమంలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలని కలక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.

తూర్పు గోదావరి జిల్లాలో కొత్తగా జాయిన్ అయిన ఎంపిడిఓ లు తక్షణం కలెక్టర్ రిపోర్టు చెయ్యాలని, తదుపరి మాత్రమే విధులను నిర్వర్తించాలన్నారు. అప్పటి వరకూ విధులకి హజరు కానట్లుగా పరిగణన లోనికి తీసుకుంటానని స్పష్టం చేశారు. పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనుల వివరాలు ప్రజలకి తెలిసే విధంగా ప్రదర్శించాలని, అదే విధంగా వాల్ పెయింట్స్ చేయించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ వేతన కూలీలను ఆయా ప్రాంతాలలో జరిగే కార్యక్రమం లో పాల్గొనేలా చూడాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో ఆ గ్రామ స్థాయి సచివాలయ సిబ్బంది తప్పని సరిగా హజరు కావాలన్నారు. గైరాజరు అయిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేపటి నుంచి పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి మండలం నుంచి లోతట్టు ప్రాంతాలలో, ముంపు ప్రాంతాల్లో, సమస్య ఉన్న స్మశాన వాటి అభివృద్ధి చెందిన ప్రతిపాదనలు పంపాలన్నారు.

అక్టోబరు 16 నుంచి ఇసుక రీచ్ లు ప్రారంభం కానున్న దృష్ట్యా సిసి కెమెరాలు రానున్న 24 గంటల్లో ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ప్రతి రీచ్ పాయింట్ కు 4 నుంచి 6 ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు కోసం పోల్స్ సిద్ధం చేయాలన్నారు. తదుపరి మాత్రమే ఇసుక రిచ్ వద్ద త్రవ్వకాలు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఆర్డీవో లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు, సిపివో ఎల్. అప్పలకొండ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా పంచాయితీ అధికారి బి. శ్రీనివాస రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఎండీ అలీముల్లా, జిల్లా హార్టీకల్చర్ అధికారి బి. సుజాత కుమారి పాల్గొన్నారు.



## విజయ వాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్...

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:శ్రీ దుర్గా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి దీక్షలో ఉండి అమ్మవారి శరన్నవరాత్రుల అనంతరం నిమజ్జనం తర్వాత శ్రీ విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనించుకున్న యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు.



## కాకినాడ పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో 50 ఫిర్యాదులు..

### ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పి..

కాకినాడ, అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞాపనలు స్వీకరించారు. కార్యక్రమంలో 50 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సత్వరమే సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సత్వరమే న్యాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎం జె వి భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల పైన అవగాహన సదస్సు..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం. ప్రస్తుతం డ్రగ్స్ నేరాల పైన కఠిన శిక్షల గురించి వివరించారు. సైబర్ నెలలో ముఖ్యంగా జాబ్స్ ఫ్రాడ్స్, బిజినెస్ ఫ్రాడ్స్ , సోషల్ మీడియా వెబ్సైట్లో ఫ్రాడ్స్ పైన వివరించారు.



## దసరా శుభాకాక్షలు తెలిపిన బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని, హైదరాబాద్ లోని వారి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ..కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ..టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి.

## జై భవాని దుర్గామాత మాత్రేనమః అమ్మా భవాని మాత చల్లగా చూడు మాతల్లి

వాయిస్ టుడే/ గుమ్మడిదల : దోమడుగులో దుర్గా భవాని కమిటీ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా జరుగుతున్న అమ్మ వారి శోభా యాత్ర. అమ్మ.... అందరినీ చల్లగా చూడు తల్లి అంటు భక్తులంతా నిమజ్జనం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్వేచ్ఛ రెడ్డి, భీమ్ శంకర్, రాజిరెడ్డి, పువ్వుల రాజు,శ్రీకాంత్, రాంప్రసాద్,చారి,వేణు,అశోక్ మరియు దుర్గా భవాని మాత కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 15 అక్టోబరు 2024


# ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్‌కుమార్‌పై దాడి ఖండించిన జిల్లా ఆటో జేఏసి నాయకులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 14 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పై మారణాయుధాలతో దుండగుల ముకుమ్మడి దాడి ని ఖండించిన జిల్లా జేఏసి. బెల్లంపల్లి ఆటో డ్రైవర్లు దాడికి నిరసనగా సోమవారం బందు పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా బంధులో పాల్గొన్న ఆటో డ్రైవర్లు, యూనియన్ ప్రెసిడెంట్ డ్రైవర్ పై నిరసన గా బంద్ లో పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ప్రెసిడెంట్, మరో డ్రైవర్ బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఆటో డ్రైవర్ లక్ష్మణ్ ఆటోలో మద్యం మత్తులో ఒక వ్యక్తి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ ను నానా ఇబ్బందులు పెడుతూంటే, కొంచవెల్లి ఆటో స్టాండ్ వద్ద ఉన్న యూనియన్ ప్రెసిడెంట్ ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమారుని సంప్రదించాడు మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ఆటో డ్రైవర్ల ను ఇబ్బంది పెట్టొద్దు అని ఎంత బతిమిలాడిన వినకుండా నానా బూతులు తిడుతూ దుశించారు. మద్యం మత్తులో ఉన్న వ్యక్తి అతని కొడుకులకు ఫోన్ చేసి ఆటో డ్రైవర్లు నన్ను కొడుతున్నారు రండి అని వారిని పిలిపించి వచ్చిన వాళ్లు ఎవరితో ఏమి మాట్లాడకుండా నానా బూతులు తిడుతు ఆటో స్టాండ్ అడ్డా దగ్గర కూర్చున్న ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమారు, కొంపెల లక్ష్మణ్ లను కొంతమంది వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచడంతో బయపడి వెంటనే అక్కడి నుంచి కట్ట రామ్ కుమార్



తప్పించుకొని పారిపోయి 1టౌన్ పోలీస్లకు సమాచారం అందించిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఆటో డ్రైవర్ కొంపెల లక్ష్మణ్ ను తీవ్రంగా గాయపరిచి పారిపోయినట్లు వారు ఆరోపించారు. ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమార్, ఆటో డ్రైవర్ కంపెల లక్ష్మణ్ లపై ఆరుగురు వ్యక్తులతో దాడి చేయించిన వ్యక్తి పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని తెలిపారు. ఆటో యూనియన్ అధ్యక్షులు, ఆటో డ్రైవర్ ఇద్దరి పై అమానుషంగా దాడి చేసారని అందుకు నిరసనగా సోమవారం ఉదయం నుండి 1 గంటవరకు అందరు స్వచ్ఛందంగా ఆటోల బందు లో పాల్గొనాలని పిలుపునిచ్చారని అన్నారు. ఇక ముందు ఆటో డ్రైవర్ల పై దాడులు జరగకుండా చూడాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కి 150 మంది ఆటో డ్రైవర్లు సంతకాల సేకరణ చేసి వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు ఆటోలో బంద్ లో స్వచ్ఛందముగా పాల్గొని బంద్ కు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 26 ఫిర్యాదులు

అనకాపల్లి, అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన 26 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, వారితో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ పాల్గొన్నారు.

## డి. ఎస్. సి పరీక్షలో జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించిన మౌనిక



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 14 2024 (వాయిస్ టుడే) : టీచర్ పోస్ట్ సాధించాలనే పట్టుదలతో చదివి డి. ఎస్. సి పరీక్షలో జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించిన ఆలేటి మౌనిక. బెల్లంపల్లి హనుమాన్ బస్తీ కి చెందిన మౌనిక స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లో ఈ ఘనత సాధించింది. సింగరేణి ఉద్యోగియైన తండ్రి ఆలేటి లక్ష్మణ్, తల్లి సుజాత ప్రోత్సాహం తో కరీంనగర్ శ్రీనుస్ ఇంగ్లీష్ చాంప్స్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్నారు. మొదటి నుండి చదువులో ప్రథమంగా నిలిచిన మౌనిక కొద్ది రోజులు ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఈసారి ఎలాగైనా టీచర్ పోస్ట్ సాధించాలనే దృఢసంకల్పంతో మొదటి ప్రయత్నంలోనే టీచర్ గా ఎంపికయ్యారు. టీచర్ పోస్ట్ సాధించిన మౌనికను కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందించారు.



## శివుడి సన్నిదిలో రుద్ర హెూ మం

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట : కొండపైన ఉన్న పర్వత వర్ధిని రామ లింగేశ్వర స్వామి సన్నిధిలో సోమవారం సందర్భంగా స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు రుద్ర హెూమం వేద పండితుల ఆద్వర్యం లో ఘనంగా చేశారు

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన మేయర్ అమర్ సింగ్..!



వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 14 మేడిపల్లి : పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ డిఈ సాయినాథ్ గౌడ్,ఆర్.ఓ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వలకు సంసిద్ధం

### గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు

వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి నిల్వ చేసేందుకు గిడ్డంగుల సంస్థ గోదాములు సిద్ధంగా ఉన్నాయని ఆ సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలిపారు. ఈసీజన్‌లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించకుండా, ప్రభుత్వ శాఖలు, సంస్థల పరిధిలోని గోదాముల్లోనే నిల్వ ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ నేపథ్యంలో గిడ్డంగుల సంస్థ సంసిద్ధతపై 'ఆయన ముచ్చటించారు. ఆ వివరాలు మీ కోసం.. మిల్లర్లకు గోదాముల సౌకర్యం తక్కువగా ఉంటుంది. ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని ఆరు బయటే ఉంచుతున్నారు. ధాన్యం తడిచి, పాడై నష్టం ఎక్కువ జరుగుతోంది. రానున్న రోజుల్లో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే ప్రభుత్వ శాఖలు, సంస్థల పరిధిలోని గోదాముల్లోనే ధాన్యం నిల్వ ఉంచాలని ఆదేశించింది. ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో గోదాములు ఉన్నాయి. వీటిలో 3.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయవచ్చు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోతమ సంస్థ నిర్వాహణలోనే వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములు, మార్క్‌ఫెడ్ గోదాములు, ప్రైవేటు గోదాములు 20 వరకు ఉన్నాయి. వీటి సామర్థ్యం 1.50 లక్షల మెట్రిక్ టన్నులు. వీటిలో ధాన్యం తడవకుండా నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది.

## చదువుల తల్లికి సాయమందించరూ.. వైద్యవిద్యలో సీటు సాధించిన గిరి పుత్రిక



సత్తుపల్లి: వైద్యురాలిగా ఎదిగి సమాజానికి తన వంతు సేవ చేయాలన్న ఆలోచనతో బైపీసీ కోర్సును ఎంచుకుంది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువతి నాలుగేళ్ల క్రితమే నీట్‌లో ప్రతిభ చూపినా ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ముందుకెళ్లలేకపోయింది. ఎలాగైనా వైద్యవిద్య చదవాలనే తలంపుతో ఈ ఏడాది నీట్ పరీక్ష రాసి ఎంబీబీఎస్ సీటు సాధించింది. కానీ మళ్లీ పేదరికమే ఆ విద్యార్థిని పురోగతికి ప్రతిబంధకంగా మారింది.

సత్తుపల్లి పట్టణ పరిధిలోని గుడిపాడుకు చెందిన నాయకపోడు గిరిజన దంపతులు రాజిని ప్రసాద్, నాగమణి కుమార్తె శివభార్గవి. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబంలో జన్మించిన శివభార్గవి ఐదో తరగతి వరకు స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుకుంది. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్య చదివి, ఖమ్మంలోని అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ గురుకుల కళాశాలలో 2020లోనే ఇంటర్ (బైపీసీ) పూర్తి చేసింది. అదే ఏడాది నీట్ పరీక్ష రాసి కేటగిరీ విభాగంలో ర్యాంక్ సాధించినా వైద్యవిద్య చదివేందుకు కావల్సిన కనీస పరిస్థితులు లేక విరమించుకుంది. కానీ ఎలాగైనా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని భావించి తల్లిదండ్రులను ఒప్పించి మళ్లీ నీట్ ప్రవేశ పరీక్ష రాసింది. కోచింగ్ సెంటర్లకు వెళ్లి కుస్తీపడితే తప్ప ప్రవేశం దొరకని కోర్సులో సీటు కోసం ఇంట్లోనే ఉంటూ యూట్యూబ్ తరగతుల సాయంతో సిద్ధమైంది.

ఈ ఏడాది నీట్‌లో స్టేట్ ర్యాంకు 7,146, ఎస్టీ కేటగిరీ ర్యాంకు 567 సాధించింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో శివభార్గవికి సీటు వచ్చింది. 'ఏ' కేటగిరీ విభాగంలో ఏడాదికి రూ.2.5 లక్షల చొప్పున వైద్యవిద్యకు దాదాపు రూ.12.5 లక్షలు అవసరమవుతాయి. రీయింబర్స్ రూపంలో చాలా స్వల్ప మొత్తంలోనే మినహాయింపు ఉంటుంది. ఈ నేపథ్యంలో చదువుకోవాలన్న బిడ్డ తపనను చూస్తున్న తల్లిదండ్రులు ఏం చేయాలో తోచని స్థితిలో కుమిలిపోతున్నారు. కళాశాల రుసుములు, మెటీరియల్స్, పుస్తకాల కొనుగోలుకు సాయం అందించి తమ కుమార్తె చదువుకు అండగా నిలవాలని దాతలను వేడుకుంటున్నారు.

**దాతలు సంప్రదించాల్సిన నంబరు: 9394450050**




## క్రీడా రంగం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ...

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.. అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్**

**గ్రామీణ క్రీడ రంగానికి అధిక ప్రాధాన్యత.. గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేసింది**

**జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి**

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్,అక్టోబర్-14,(వాయిస్ టుడే) రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, క్రీడల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపే దిశగా కృషి చేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు.సీఎం కప్ రిలే ర్యాలీ సోమవారం సుల్తానాబాద్ పట్టణం శాస్త్రి నగర్ నుండి ప్రారంభమై ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్ ఆధ్వర్యంలో కొనసాగింది.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నవంబర్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సైతం విద్యార్థులను క్రీడలు ఆడే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడు కావడంతో క్రీడల పట్ల మక్కువ చూపిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగాలతోపాటు నగదు పురస్కారాలు, ముఖ్య కూడళ్లలో ఖరీదైన స్థలాలు ఇస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సుల్తానాబాద్ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నం మధు నోడల్ ఆఫీసర్, గోకుల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, రతన్ కుమార్ బోస్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎండి గౌస్ నేషనల్ అథ్లెటిక్ కోచ్,సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్షుడు వేల్పుల సురేందర్, జనరల్ సెక్రెటరీ దాసరి రమేష్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కడారి రవీందర్, మాజీ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శంకరయ్య,బైరగోని రవీందర్, దాసరి ప్రసాద్, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్, కుమార్ కిషోర్,క్రీడా సంఘాల నాయకులు పెద్దపల్లి జిల్లా రబ్బి అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గట్టయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, కుమార్, సదానందం, వెంకటేష్, హరికృష్ణ, ఇక్బాల్, శివ, అజ్జు, సతీష్, పవన్, సంపత్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, , క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓంకార్ వర్ధంతిని విజయవంతం చేయాలి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 14 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా కమిటీ ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని కొత్త బస్టాండ్ ఎంఎం సి పి ఐ యు పార్టీ ఆఫీసులో జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అధ్యక్షతన ఎం సి పి ఐ యు పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి మాట్లాడుతూ ఎం సి పి ఐ యు వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ మాజీ ఎమ్మెల్యే 16వ వర్ధంతి సందర్భంగా 17 అక్టోబర్ 2024న ఉదయం 11 గంటలకు కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల స్థూపం వద్ద మచ్చాపురం వరంగల్ జిల్లా లో జరుగు సదస్సులను జయప్రదం చేయాలని కామ్రేడ్ ఓంకార్ నాటి ఉమ్మడి నల్గొండ నేటి సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలం ఏపూరు గ్రామంలో జన్మించారు. తన 14వ ఏటనే గ్రామంలో భూస్వాములు నాటి నైజం పరిపాలనలో కాసిం రాజ్వీ సేనలు కొనసాగిస్తున్న దోపిడీ, వెట్టిచాకిరీ, బానిసత్వాని, మహిళలపై సాగిస్తున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభలో చేరి గొరిల్లా శిక్షణ పొందిన సభ్యుడిగా, దళ నాయకుడిగా, ఏరియా దళ కమాండర్ గా నైజాం రజాకారు, భూసాబ్ మీ శక్తుల ఆగడాలపై పోరాటం కొనసాగించారు. ఆ పోరాటంలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పెంచడంలో




ప్రముఖ పాత్ర పోషించారు. కామ్రేడ్ ఓంకార్ ఉద్యమ పోరాట కాలంలో నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ముఖ్యంగా గోదావరి ప్రాంత పోరాటాలలో ఆదివాసులతో మమేకమై నిర్వహించిన పోరాటపాత్ర గణనీయమైనది. పోరాట విరిన తర్వాత పార్టీ నిర్ణయం మేరకు వరంగల్ జిల్లాలో నాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ, 1964లో మారుతిష్టు పార్టీ నిర్మాణంలో, 1984 నుండి పార్టీ వ్యవస్థాపక నేతగా ఎంసీపీఐ పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక ఓంకార్, పోషించారు. ఈ పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, ఎం సి పి ఐ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఎం సి పి ఐ యు జిల్లా కమిటీ సభ్యులు కొండా శ్రీనివాస్, ఆరెపల్లి సతీష్, ఆకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.